

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 10, జూన్ 2025 | 16 పేజీలు







## కోడెలను వ్యవసాయ అవసరాలకే వినియోగించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

గోశాలలో రైతులకు 100 జతల కోడెల పంపిణీ

16లో








## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలి

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క

16లో
















## నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రిని కలిసిన జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర నూతన మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మంత్రిగా నియమితులైన ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, సింగరేణి డివైసిఎంఓ బాలకోటయ్య ఉన్నారు.

## ఘనంగా అమ్మ నాన్నకు ప్రేమతో బృహత్తర సత్కారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





రామగుండం నియోజక వర్గంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవించేందుకు అమ్మ నాన్నకు ప్రేమతో అనే బృహత్తర సత్కార కార్యక్రమాన్ని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని బృందావన్ గార్డెన్స్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల కరస్పాండెంట్లకు మెమోంటోలు అందజేసి, శాలువాతో సన్మానించారు. విద్యార్థులచే వారి తల్లిదండ్రుల పాదాలకు పూలు చల్లించి పాదాభివందనం చేయించారు. అమ్మ ఇచ్చిన జీవం, నాన్న ఇచ్చిన ధైర్యం, గురువులు ఇచ్చిన జ్ఞానం నా ఈ విజయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను సన్మానించడం అనేది చదువుల తల్లిని సత్కరించినట్లే అన్నారు. గతంలో కూడా ఇలాగే అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గౌరవించడం జరిగిందని, ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, పిడుగు కృష్ణ, తడగొండ నర్సన్న, బిజెపి మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ, మిట్టపల్లి సతీష్, బోడకుంట సుభాష్, నాయకులు కోడూరి రమేష్, అందె రాజకుమార్ చారి, జక్కన బాలు, కళ్యాణ్, కుడుముల సంజీవ్, సిలువేరి అంజి, కందె సాగర్, జక్కుల ప్రవీణ్, పద్మ, ఏసు లత తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ రావు భవన్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా, ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్య అతిథులుగా, జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు బరిగెల ప్రసన్న, బిఆర్ఎస్‌వి రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొలుగూరి చింటూ హాజరై మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా రంగురంగుల కరపత్రాలతో, లేనివి ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ ఉచిత రవాణా సౌకర్యం, ఫీజులో రాయితీ కల్పిస్తామని మాయ మాటలు నమ్మబలికి విద్యార్థులను పాఠశాలలో చేరిన తర్వాత మొత్తం ఫీజు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులు మాయ మాటలను నమ్మవద్దని ప్రభుత్వ అనుమతులు పొందిన పాఠశాలలలో మీ పిల్లలను చేర్పించాలని వారు అన్నారు. నియమ, నిబంధనలు పాటించని పాఠశాలలపై విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, గాజుల వినయ్, బన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఈఓకు జార్జిరెడ్డి పిడిఎస్‌యు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని, నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి డిఈఓ మాధవికి జార్జిరెడ్డి పిడిఎస్‌యు నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనిఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రత్న నరేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు హరీష్, నరసింహ, సిద్ధూ, శివమణి, సాయి విష్ణు, కార్తీక్ పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభించడానికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఎంపీ అరవింద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర హోం , సహకార మంత్రి అమిత్ షా జీ తెలం గాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారం భించ డానికి ఆహ్వానిస్తు న్నారు. సోమవారం, నిజాం బాద్ ఎంపీ అరవింద్ జాతీయ పసుపు బోర్డు చైర్‌పర్సన్ పల్లె గంగా రెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర హోం , సహకార మంత్రి శ్రీ అమిత్ షా జీని కలిశాము మరియు తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవానికి అధికారిక ఆహ్వానాన్ని అందజేసారూ దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అయిన తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆహ్వానాన్ని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా మనస్ఫూర్తిగా అంగీకరించారని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో, అమిత్ షా జాతీయ పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారు, ఇది భారతదేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ మరియు ప్రపంచ మార్కెట్ యాక్సెస్ యొక్క కొత్త శకానికి ప్రతీక.నిజామాబాద్‌లో బోర్డు మరియు దాని ప్రధాన కార్యాలయం ఏర్పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ దార్శనిక నాయకత్వంలో, రైతుల గొంతును గౌరవించడానికి మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాగ్దానాలను దృఢ సంకల్పం మరియు సమగ్రతతో నెరవేర్చడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం యొక్క ఖచ్చితమైన తేదీ మరియు సమయాన్ని సకాలంలో ప్రకటిస్తాము అన్నారు అన్నారు.

## జూలై 31 లోపు ఎస్సీ న్యాయవాద పట్ట భద్రులు శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జూలై 31 లోపు ఎస్సీ న్యాయవాద పట్ట భద్రులు ప్రభుత్వ న్యాయవాది వద్ద శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ న్యాయవాద పట్టభద్రులు 202526 సంవత్సరానికి గాను జిల్లా ప్రభుత్వ న్యాయవాది వద్ద న్యాయవాద వృత్తిలో శిక్షణ పొందుటకు కొత్తగా న్యాయవాద పట్టా పొందిన ఎస్సీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షల మించి ఉండకూడదని, ఇట్టి శిక్షణ పొందినందుకు జూన్ 11 నుండి జ్యూలై 31 లోపు వెబ్‌సైట్‌లో ఎస్సి న్యాయవాద అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భాస్కర్ రావు భవన్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా, ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్య అతిథులుగా, జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు బరిగెల ప్రసన్న, బిఆర్ఎస్‌వి రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొలుగూరి చింటూ హాజరై మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా రంగురంగుల కరపత్రాలతో, లేనివి ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ ఉచిత రవాణా సౌకర్యం, ఫీజులో రాయితీ కల్పిస్తామని మాయ మాటలు నమ్మబలికి విద్యార్థులను పాఠశాలలో చేరిన తర్వాత మొత్తం ఫీజు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులు మాయ మాటలను నమ్మవద్దని ప్రభుత్వ అనుమతులు పొందిన పాఠశాలలలో మీ పిల్లలను చేర్పించాలని వారు అన్నారు. నియమ, నిబంధనలు పాటించని పాఠశాలలపై విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, గాజుల వినయ్, బన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

### - స్వామివారిని దర్శించుకున్న 65వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 65వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## జగిత్యాల పట్టణ సీఐ గా కరుణాకర్, రూరల్ సిఐగా సుధాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న పలువురు సీఐలను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.వేణుగోపాల్ ను హైద్రాబాద్ ఐజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని, ఆయన స్థానంలో రామ గుండం కమిషనరేట్ పరిధిలోఎస్బి ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పెరుక కరుణాకర్ ను జగిత్యాల టౌన్ సీఐ గా నియమిస్తూ ఉతర్వలు వెలువడ్డాయి. అలాగే జగిత్యాల రూరల్ సీఐగా పని చేస్తున్న వై.కృష్ణారెడ్డిని హైద్రాబాద్ ఐజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని, ఆయన స్థానంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న దామెర సుధాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి..

# ముస్లిం సమాజాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఒక్క మంత్రి పదవి కూడా కేటాయించకపోవడం సరికాదు
- మున్సిపల్ ఎన్నికల లోపు తప్పు సరిదిద్దుకోకుంటే బుద్ధి చెబుతాం
- ముస్లిం సంఘాల ఐక్య వేదిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ముస్లిం సమాజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ముస్లిం సంఘాల ఐక్య వేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై సరైంది కాదని అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. 13.5 శాతం జనాభా కలిగిన ముస్లిం సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి కూడా కేటాయించకపోవడం విస్మరణీయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ముస్లిం డిక్లరేషన్‌లోని వాగ్దానాలను కూడా ప్రభుత్వం విస్మరించిందని ఐక్యవేదిక ఆరోపిం చారు. ఎన్నికల సమయంలో ముస్లిం ప్రజలం దరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని వారు గుర్తు చేస్తూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి పదవుల కేటాయింపులో ముస్లిం సమాజాన్ని విస్మరిస్తుందని తాము కలలో కూడా ఊహించలేదని ఆవేదన



వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలలోపు ముస్లిం సమాజానికి కూడా మంత్రి పదవులను కేటాయించి, జరిగిన తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా అయితే అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించామో, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ముస్లిం సంఘాల ఐక్యవేదిక సభ్యులు మోయిద్, జహహిద్, రహీం, హాది, రఫీఖుల్లా ఖాన్, షాకీర్, మునీర్, అఖిల్, ఇలియాస్, రహీం, తాజోద్దీన్, యాఖూబ్, మలిక్, జమీరుద్దీన్, జీశాన్ ఆదిల్, సయీద్, షకీల్, జునేద్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రామగుండం ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది రక్తదానం చేశారు. రక్త దానం చేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావుతో పాటు మున్సిపల్ సిబ్బంది చంద్రా రెడ్డి, శంకర్ స్వామి, సాయిరాం, రాజ్ కుమార్, రవితేజ, శ్రీ పాల్, కిరణ్, యుగాంత్, శ్రావణ్, మధు, శ్రీకాంత్, కోటయ్య, సత్యనారాయణతోపాటు కాంట్రాక్టర్లు గంగరాజు, తేజ, మెరుగు రాజేష్, పాత్రికేయులు వాసు ఉన్నారు. రక్తదానం చేసిన వారిని అదనపు జిల్లా కలెక్టర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణ శ్రీ



అభినందించడంతోపాటు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు అమూల్, స్వాతి, స్టాఫ్ నర్స్ సాయి వర్షిణి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులున్నారు.

## అల్లూరులోనే శ్రీపాదకాలనీని కొనసాగించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పూర్వపు 18వ డివిజన్‌లోని శ్రీపాదకాలనీని నూతనంగా ఏర్పాటు చేస్తున్న 23వ డివిజన్‌లోని అల్లూరు గ్రామంలోనే కొనసాగించాలని కాలనీవాసులు కోరారు. నగర ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీని సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తాము వంద ఏళ్లుగా అల్లూరు గ్రామంలోనే ఉంటున్నామని, ప్రభుత్వం డివిజన్ల పునర్విభజనలో భాగంగా వేరే ప్రాంతమైన 24వ డివిజన్ హనుమాన్ నగర్‌లో కలపడం సరైన విదానం కాదన్నారు. దళితుల ఓట్లు తక్కువ చూపే ప్రయత్నం జరుగుతోందని, అందుకే ఓటర్లను పూర్తిగా లెక్కించలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విరమించుకోవాలని, 23వ డివిజన్‌లో విలీనం చేయాలని, లేకపోతే కార్పొరేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. వినతి అందజేసిన వారిలో బాదే భూమయ్య, దాసరి బాలరాజు, కంక శ్రీనివాస్, పి.రాజమల్లు, బాదె శంకర్, సాంబరాజు, కనకయ్య, రాజు, శోభన్ బాబు, ధోని, రమాకాంత్, శ్రీనివాస్, సాగర్

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ మందుబాబులకు సామాజిక శిక్ష

- మందుబాబులచే మొక్కలు నాటించిన న్యాయమూర్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌లకు పట్టుబడ్డ 28 మంది మందుబాబులకు జరిమానాతోపాటు, సామాజిక సేవలో భాగంగా మొక్కలు నాటించారు ఖని 1వ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ సారిక. వివరాల్లోకి వెళ్తే... డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ మందుబాబులను గోదావరిఖని వన్‌టౌన్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ అభి సోమవారం ఖని 1వ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ సారిక ముందు హాజరు పరిచారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 24 మందికి ఒక్కొక్కరికి 2వేల జరిమానా, మరో 4గురికి 2500 రూపాయల జరిమానాతోపాటు, సామాజిక సేవలో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటాలని జడ్జి ఆదేశించారు. దీంతో మందుబాబులు ఫైన్ చెల్లించి, కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.

## బడిబాట కార్యక్రమం పై గ్రామ సభలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలో 13 గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించారని ఎంఈఓ సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామంలో బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను ఉచిత పాఠ్యపుస్తకాలను మధ్యాహ్న భోజనం ద్వారా డిజిటల్ బోధన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో యువ రైతు మృతి

ప్రభాత వార్త కొనరావుపేట:



అప్పుల బాధతో యువరైతు మృతి చెందిన సంఘటన కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోచోటుచేసుకుంది గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అన్నవేనీ తిరుపతి,(36) అనే రైతు స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో తీవ్ర మనస్తాపం చెంది ఈ నెల 5న ఇంట్లో గడ్డి మందు తాగాడు. గమనించిన భార్య స్థానికుల సహాయం తో ఎల్లారెడ్డి పేట హాస్పటల్ కు తరలించారు. చికిత్స పొందుతూఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతిని తల్లి లక్ష్మీ ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య లతిక, కూతురు హన్సిని, కుమారుడు ఉన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణం లోని బీడీ కాలనీ కి చెందిన ఓర్సు అక్షయ్‌కు చెందిన తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే..బీడీ కాలనీకి చెందిన అక్షయ్ ఈనెల 06 న తన స్వగ్రామం అయిన ఖానాపూర్ కి వెళ్ళి, తిరిగి సోమవారం ఉదయం పట్టణంలోని తన ఇంటికి వచ్చి చూడగా..తన ఇంటి తాళం పగలగొట్టబడి ఉండగా..ఇంటి లోని బీరువా లో ఉన్న 1తులం బంగారు గొలుసు, 1/2 తులం బంగారు కమ్మలు, వెండి పట్టా గొలుసులు15 తులాలు గల వస్తువులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పిర్యాదు చేయగా..బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. తనుగుల గ్రామానికి చెందిన జూపాక ప్రశాంత్ అతడి చెల్లి జూపాక పల్లవి బూజునూరు కి చెందిన తోడేటి అజయ్ గౌడ్ అనే వ్యక్తిని ప్రేమించగా పెద్దల సమక్షంలో వివాహం జరిపించగా బూజునూరు గ్రామానికి చెందిన 1. మాచర్ల రాకేష్, 2. మామిడి సాయి కుమార్, 3. కొత్వాల కళ్యాణ్, 4. తోడేటి పవన్, 5. రౌతు రాకేష్, 6. ఇల్లందుల రమేష్ అనువారు భోజనాల దగ్గర గొడవ చేసి ఫిర్యాది యొక్క తమ్ముళ్లు అయిన హరీష్, పవన్ కళ్యాణ్ లను చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టి కులం పేరుతో దూషించగా వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## తనిఖీలు


గోదావరిఖని, ప్రభాతవార్త:

పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అంతర్గాం మండలంలోని విత్తన, పురుగు మందుల షాపుల్లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. సిఐ టి.ప్రవీణ్ కుమార్, ఎస్ఐ వెంకట్, ఎఓ సతీష్, ఎఈఓ హరీష్‌లు తనిఖీలు చేపట్టారు. నిషేధిత బిజి 3 పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ కలుపు మందు అమ్మవద్దని, అదేవిధంగా రైతులు తెల్ల గుడ్డ సంచులో, విడిగా అమ్మే పత్తి విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, తప్పకుండా బిల్ తీసుకోవాలని తెలిపారు.

## డాక్టర్ భూమారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ నగరంలో ప్రముఖ సీనియర్ డాక్టర్ భూం రెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**కథలాపూర్, ప్రభాతవార్త :** భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. కథలాపూర్ మండలంలోని తాండ్రియాల, గంభీర్ పూర్ గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసిన సేత్ వార్ పహాని, పాత రికార్డ్ వెరిఫికేషన్ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, కథలాపూర్ తహసిల్దార్ వినోద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జువ్వాడి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం పైడుమడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లబ్ధిదారుల ఆహ్వానం మేరకు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన భూభారతి కార్యక్రమంలో పాల్గొని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి ద్వారా రైతులను ఎలా మోసం చేసింది వివరించి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రజలందరికీ న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శుక్రవారం అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కృష్ణ చైతన్యతో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆశిరెడ్డి రాజేశం, నేమురి భూమయ్య, దొమ్మటి నరేందర్ గౌడ్, నేమిళ్ల రామ్మోహన్, సత్తిరెడ్డి, దొమ్మటి తిరుపతి గౌడ్, దుంపల అశోక్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచాలి

**చొప్పదండి ప్రభాతవార్త,**



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యపై నమ్మకం కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని చాకుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు అనంతరం ఎదురుగట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర అశోక్ రెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి మోహన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజాన పురం చందు నాయకులు పెరుమండ్లగంగయ్య గౌడ్ కొట్టే అశోక్ చాకుంటా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె తిరుమల తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్ వాస్తవ్యులు ఏళ్లరామ్ రెడ్డికి శాల్వతో ఘనంగా సన్మానం

## .!! సామాజిక సేవ ప్రతిభకు

**ముస్తాబాద్ , ప్రభాతవార్త** ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ హోసూర్ తమిళనాడు వారు సామాజిక సేవలను గుర్తించి ఎన్నారై ఏళ్ల రాంరెడ్డికి తమిళనాడులో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానంచేసి ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏళ్లరామ్ రెడ్డితో నాడు విద్యను అభ్యసించిన బాల్యమిత్రులు తదితర రంగాలలో



స్థిరపడిన వారు హర్షం వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో రామ్ రెడ్డికి స్వీట్లు తినిపించి అనంతరం ఘనంగా శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు మాజీ విద్యాకమిటీ చైర్మన్ కస్తూరి శ్రీనివాసరెడ్డి, బీసీస్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఎన్నారై రామ్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు డాక్టర్ రాజేందర్,సందుపట్ల అంజిరెడ్డి ,కూర సంతోష్ ,రాజాగౌడ్, ఎం.సత్యనారాయణ, కస్తూరి వెంకటరెడ్డి, దమ్మ రవీందర్ రెడ్డి, కట్ట బాపురావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు...


# మన ప్రభుత్వ బడిని మనమే కాపాడుకోవాలి

**వీర్నపల్లి ప్రభాత వార్త:**

ప్రో జయశంకర్ బడి బాటలో కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు మండల కేంద్రంలోని పి ఎం శ్రీ వీర్నపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల కేంద్రంలో ఇంటింటి సర్వే చేస్తూ అన్ని వసతులు, సౌకర్యాలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, ఉండే ప్రభుత్వ బడులకు మీ పిల్లలను పంపందాని తల్లితండ్రులకు వివరిస్తూ, మన ఊరి బడిని మనం కాపాడుకుందాం అంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు



# కోరుట్ల వార్త



# యూనిఫామ్స్ పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల నాగులపేట, ప్రాథమిక పైడిపడుగు, ప్రాథమికోన్నత పాఠశాల గుంలపూర్, మోడల్ స్కూల్ కల్లూరు, ప్రాథమికోన్నత పాఠశాల కల్లూరు, ప్రాథమిక పాఠశాల మాదాపూర్, కస్తూరి భా గాంధీ బాలికల పాఠశాల కల్లూరు 8 పాఠశాలలకు ఐకేపీ కేంద్రం నందు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయులు నరహరి, ప్రిన్సిపాల్ మోహన్, ఐకేపీ ఏపీఎం శంకర్, వి.ఓ లు సి.ఆర్.పి లు పి.గంగాధర్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

# సర్కారీ బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలి

## ......ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణం లోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల నందు బడి బాట కార్యక్రమం ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ సోమవారం ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన, నాణ్యమైన చదువు బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గుడ్లు, రాగి జావ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, మాజీ కౌన్సిలర్ సంగెం లింగన్న, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, ధన లక్ష్మి, సుమలత అంగన్ వాడి టీచర్స్ హిమగిరి, లక్ష్మి, పద్మ, రాజమణి, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐదో వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు

**చొప్పదండి ప్రభాతవార్త,** ఐదో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులను పోశారు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోయడం శరవేగంగా కొనసాగుతున్నాయి కమిటీ సభ్యులు అధికారులు దగ్గర ఉండి ఇండ్ల నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కల్లపల్లి ప్రేమ్ కుమార్ మహమ్మద్ జహంగీర్ వార్డు ఆఫీసర్ సుధాకర్ పలువురు సభ్యులు పాల్గొన్నారు



# వీనస్ గ్యాస్ట్రో లివర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని ప్రారంభించిన జీవన్ రెడ్డి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రం పాత బస్టాండ్ లో వీనస్ గ్యాస్ట్రో, లివర్,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సోమవారం ఉదయం ప్రారంభమైంది. ప్రముఖ జ్యోతిష, వాస్తు, పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక హాజరై పూజలు చేసి వినస్ గ్యాస్ట్రో హాస్పిటల్ అధినేత డాక్టర్ సాయికుమార్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఐఎంఎ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గురువారెడ్డి,రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించారు. జగిత్యాల పట్టణంలో మొట్టమొదటి గ్యాస్ట్రో హాస్పిటల్ ఇదే కావడం గమనార్హం. ఏ ఐ జీ హాస్పిటల్స్ అధినేత, పద్మ విభూషణ్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి, జూమ్ లో మాట్లాడుతూ ఈ గ్యాస్ ట్రో హాస్పిటల్ జగిత్యాలకి తలమానికంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని డాక్టర్లు డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ పద్మిని,డాక్టర్ మొర



సుమన్,డాక్టర్ అయిల్ నేని సుమన్ రావు,చిట్కేశ్వరి గంగాధర్, శ్రీదేవి, డాక్టర్ సాయికుమార్, శ్రేయ, పట్టణ ప్రముఖులు, డాక్టర్లు,వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**▶మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు**

రాయికల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని రాయికల్ మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. సోమవారం ఇటిక్యాల గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ ఉపాధ్యాయ బృందం కలిసి నిర్వహించిన ఇంటింటికి బడి బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, నూతన పోకడలకు అనుగుణంగా, ప్రైవేటు పాఠశాలలకంటే మెరుగైన పద్ధతి లో విద్యార్థులకు కంప్యూటర్ విద్య, ఐ.ఎఫ్.పి ప్యానెల్స్ ద్వారా డిజిటల్ క్లాస్ ల నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, సీనియర్ పాత్రికేయులు అనుపురం లింబాద్రిగౌడ్ లు పాల్గొని ప్రభుత్వ బడులలో లభిస్తున్న మెరుగైన విద్య, ప్రభుత్వ విద్య ప్రాధాన్యత, పరిరక్షణ గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కనగర్తి శ్రీనివాస్, ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, ఎద్దండి రమేష్ రెడ్డి, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం

**▶ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో మరణించగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను వారి నివాసం లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందిస్తున్న నాయకుడి మరణం ప్రజలకు తీరనిలోటనీ,భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాక్షి ంచారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,మహమూద్ అలీ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్యాబినెట్ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం నాడు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రి లక్ష్మణ్ కుమార్ పుష్పగుచ్చం ఇచ్చి ధన్య వాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## జూన్ 10 నుండి 17 వరకు అమ్మ మాట- అంగన్ వాడి బాట

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లాలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమన్ని జూన్ 10 నుండి జూన్ 17 వ తేది వరకు నిర్వహించనున్నారు ఈ సందర్భంగా జూన్ 09 రోజు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క జిల్లా కలెక్టర్ లకు విడియో కాన్ఫిరెన్సు ద్వారా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు ఈ సమావేశం ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 10 నుండి జూన్ 17 వ తేది వరకు అంగన్ వాడి బాట కార్యక్రమన్ని నిర్వహించడం జరుగుతుందని అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం అనేది అంగన్వాడీ కార్యకలాపాల్లో తల్లుల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం ప్రీ స్కూల్ విద్యను బలోపేతం చేయడం పిల్లలకు మెరుగైన ఆరోగ్యం పోషకాహార అందించడానికి దృష్టి సారించిన ఒక ప్రత్యేక అవగాహన ప్రచారం అని తెలిపారు.ఇందులో స్వయం సహాయక సంఘాలు తల్లి దండ్రులు కమిటీలు జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొని అంగన్వాడి కేంద్రములో పిల్లలు తల్లిదండ్రులతో ఫోటో సెల్ఫి తీయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారిని సిబ్బందిని కోరారు

## మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ నుండి ర్యాలీగా బయల్దేరి మున్సి పల్ కమిషనర్ కి కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారుజగిత్యాల పట్టణంలోని మున్సి పల్ వార్డుల పునర్విభజన పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మున్సి పల్ కార్యాలయంలో కమిషనర్ కి కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి .

## నేడు మంత్రి హోదాలో జగిత్యాల జిల్లాకు రానున్న లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాకు మంగళవారం మంత్రి హోదాలో తొలిసారి ధర్మపురి నియోజవర్గానికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రానున్నారుపెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక క్రాస్ రోడ్డు వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...ధర్మారం మీదుగా జగిత్యాల జిల్లా ఎండపల్లి, వెల్గటూర్, రాయపట్నం నుండి ధర్మపురి చేరుకోనున్న మంత్రి అడ్లూరి...మంత్రి పదవి వరించిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్షీ ్మ నరసింహా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్...అనంతరం ధర్మపురిలోని లక్షీ ్మ నరసింహా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి అడ్లూరి..

## పాఠశాలల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**▶జిల్లా విద్యాశాఖాధికారి రాము**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కొరకు ఉపాధ్యాయులకు, పారిశుధ్య కార్మికులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో అన్ని మండలాల నుంచి ఒక్కొక్క ఉపాధ్యాయులు మరియు ఇద్దరు పారిశుధ్య కార్మికులకు పాఠశాలల్లో చేపట్టవలసిన పారిశుధ్య కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాము గారు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. తరగతి గదులతో పాటు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రముఖ వైద్య నిపుణులు వాసాల శ్రీధర్ గారు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా సెక్టోరియల్ అధికారి అనుపమ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పాఠశాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుంది అని, పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గోవర్ధన ప్రసాద్, అభయ్ రాజ్,మండల రిసోర్స్ పర్సన్‌లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు రైతు మిత్రను సద్వినియోగం చేసుకోవాలి

**▶జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



రైతులు రైతు మిత్ర అనే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారు. జిల్లాలో రైతుల వ్యవసాయ సమస్యలు తీర్చడానికి రైతు మిత్ర ఫార్మర్ ఫ్రెండ్ కార్యక్రమాన్ని సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా జగిత్యాల జిల్లాలోని 3 వ్యవసాయ సంచాలకుల కేంద్రాలు అయిన జగిత్యాల, కోరుట్ల, ధర్మపురిలలో రైతు మిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తిరుపతి, శాస్త్రవేత్తలు రజినీకాంత్, శ్రీనివాస్, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు నవీన హాస్పిటల్ ఎం డీ డా.నారాయణ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు తదితరులు ఉన్నారు

# చెత్త గూర్చి అవగాహన కలిగి ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో ప్రజలు చెత్త గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ టీ.మోహన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 19వ వార్డులో తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త,గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలు మీ ఇంటి నుండి వచ్చే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు చేసి, మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని కోరారు.తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందని,పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని,హానికరమైన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా సీజనల్ వ్యాధుల గురించి



అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడరాదని,ప్రజలందరూ ఇంటి నుంచి వెలువడే తడి చెత్త ద్వారా హోమ్ కంపోస్టింగ్ తయారు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఎండి నిజాం, అశోక్,నరేష్,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ బిజెపి లక్ష్యం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:

వికసిత్ భారత్ బిజెపి లక్ష్యమని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని బిజెపి ఆఫీసులో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో మెట్ పల్లి బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ హాజరై, మాట్లాడుతూ..వికసిత భారత్ బిజెపి లక్ష్యం అని,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లోని బిజెపి కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో వేగవంతమైన సంస్కరణలతో ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు.పర్యావరణ పరిరక్షణ పై భారతీయ జనతా పార్టీ ప్రపంచ పర్యావరణ దినం అయిన ఈనెల 5వ తారీఖు నుండి వచ్చే ఆగస్టు 15వ తారీకు వరకు దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనుందని,కార్యకర్తలు ఇందులో పాల్గొని విరివిగా చెట్లు నాటాలని పిలుపునిచ్చారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధం కావాలని, మెట్పల్లి మున్సిపల్ కైవసం చేసుకోవాలని తెలియజేయడం పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో



కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి,సుంకెట విజయ్ ,రమేష్ యాదవ్, తోకల సత్యనారాయణ, రాజిరెడ్డి, చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్ కలిగోట శ్రీకాంత్,అరిగెల రాకేష్, జెట్టి రూపేష్ రాజ్, గుంటుక హనుమాన్లు, అనిల్ ,భాస్కర్,లింగమూర్తి, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారు వద్దకే న్యాయమూర్తి

మెట్‌పల్లి టౌన్-ప్రభాతవార్త:



పెరలసిస్ తో బాధ పడుతున్న మహిళా ఫిర్యాదుదారు ఓపెన్ కోర్టు హాల్ లోకి రాలేని పరిస్థితి తెలుసుకున్న న్యాయమూర్తే స్వయంగా బయటికి వచ్చి నిలబడి విచారణ చేసిన ఘటన సోమవారం మెట్ పల్లి కోర్టులో జరిగింది. ఇబ్రహీంపట్నం పోలీసులు అందించిన సమాచారం ప్రకారం, ఈ నెల 14 న జరగనున్న లోక్ అదాలత్ లో భాగంగా రాజీ కేసుల విచారణ ప్రారంభం అయ్యింది. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన చల్ల రమక్క, అదే గ్రామానికి చెందిన చల్ల మల్లేష్, చల్ల శంకర్ లపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, వారిద్దరిపై ఎస్సై సెక్షన్ 329(4), 292, 118(1) ల కింద యఫ్. ఐ. ఆర్. నెంబర్ 174/2024 నమోదు చేసి మెట్ పల్లి కోర్టుకి ఛార్జీషీట్ పంపించారు. అనంతరం కోర్టు అట్టి కేసుకి క్యాలెండర్ కేసు నెంబర్ 549/2024 కేటాయించి నిందితులకు అప్పియరెన్స్ నోటీసులు పంపించగా, నిందితులు మరియు ఫిర్యాదుదారు కలసి కేసు రాజీ చేసుకుని సోమవారం కోర్టుకి వచ్చారు. ఫిర్యాదు దారు పేరాలసిస్ తో బాధ పడుతూ కోర్టు హాల్ లోకి రాలేని పరిస్థితి తెలుసుకున్న మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఓపెన్ కోర్టులోని విచారణ కేసుల్ని పక్కన పెట్టి ఆటోలో వచ్చిన చల్ల రమక్క వద్ద వివరాలు నమోదు చేసుకుని మల్లేష్, శంకర్ లపైన ఉన్న కేసుని కొట్టివేస్తున్నట్టు ప్రకటించారు. ఇక్కడ ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఎన్ ఎం ఎం ఎస్ ఉపకార వేతనానికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు మేకల రాజన్న తెలిపారు. పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కృష్ణ కాంతి అనే విద్యార్థి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థికి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయల చొప్పున నాలుగేళ్ల పాటు మొత్తం 48 వేల రూపాయలు అందుతాయని ఆయన తెలిపారు. కాగా విద్యార్థికి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయుడు ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

## తహశీల్దార్ రమేష్‌కి ఘన సన్మానం

మల్లాపూర్-ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవలే బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ రమేష్ గౌడ్ ని సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్మా కమలాకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ, మండల అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.




## ఎయిడ్స్ వ్యాధి నివారణకు చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఎయిడ్స్ వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపడుతుందని,ఈ వ్యాధిని నిర్మూలించి,సురక్షితంగా జీవించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలోమండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్ శ్రీనివాస్ సమక్షంలో సోమవారం టిబి,హెచ్ఐవి,హెపటైటిస్ పరీక్షలను అనుమానిత రోగులను గుర్తించి,ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ..హెచ్ఐవిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి అనగా హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ అని,ఇది ఒక రకమైన వైరస్ అని,హెచ్ఐవి సోకడానికి ప్రధానమైనటువంటి కారణం.. హెచ్ఐవి సోకిన వారు తీసుకున్న సిరంజి,బ్లేడ్,అసురక్షి తమైన లైంగిక సంబంధం,అసురక్షితమైన రక్త మార్పిడి వల్ల జరుగుతుంది అని లక్షణాలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి పరీక్షలు చేసుకోవాలని,వారికి హెచ్ఐవి ఉన్నట్టు నిర్ధారణ అయినట్లయితే వారికి ఏ ఆర్ టి సెంటర్లో మందులు ఉచితంగా అందజేయబడతాయని అన్నారు.అలాగే హెచ్ఐవి సోకిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని,అలాగే టిబి వ్యాధితో బాధపడుతున్న ప్రతి వ్యక్తి కూడా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో యంఎల్ హెచ్ పి డాక్టర్ కృష్ణవేణి,సూపర్వైజర్స్ అచ్యుతరావు,ప్రభావతి,ఏఎన్ఎం వసంత,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ గా వచ్చిన బి ఎస్ ఎస్ వరప్రసాద్



తహసిల్దార్ను మండలంలోని వేముల కుర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పెంట లింబాద్రి ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు సాల్వతో ఘనంగా సత్కరించారు. రెవిన్యూ సదస్సుకు వచ్చిన తహసిల్దార్ను నాయకులు సన్మానించారు. సన్మానించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, ఆరే రమేష్, పంచాయతీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జూన్ 18 లోపు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని బోధన

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన ఒత్తిడి లేని విద్యాబోధన ఉంటుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం బోధన తో వంద శాతం ఫలితాలను సాధిస్తున్నాయని సిరిసిల్ల ఎంఈఓ దూస రఘుపతి పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు ఎం పి హెచ్ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయగా ఎంఈఓ రఘుపతి, పాఠశాల హెచ్ఎం చక్రవర్తుల రమాదేవి, ఏఏపిసి చైర్ పర్సన్ తిప్పవరం సుధా , కాంప్లెక్స్ హెచ్ఎం లకావత్ మోతిలాల్, స్థానిక మాజీ కౌన్సిలర్లు చేన్నమనేని కీర్తి కమలాకర్ రావు, లింగంపల్లి సత్యనారాయణ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ తమ్మటి జీవన్ లతో కలిసి మాట్లాడారు. పెద్దూరు పాఠశాలలో సకల వసతులు తో కూడిన తరగతి గదులు, ఆంగ్ల భాషలో డిజిటల్ విద్యాబోధన, అమ్మాయిలకు కరాటే, కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ క్లాసెస్ నిర్వహిస్తూ పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. గ్రామస్తులు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ



ప్రచారం నిర్వహించారు. పాఠశాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంగ ప్రశాంత్, బడుగు భరత్, కారోబార్ సుమన్ ఇప్పలపల్లి పాఠశాల ఉపాధ్యాయులు సుప్రజ, సుమన్, పెద్దూరు పాఠశాల ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కధర్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్, రాజమల్లు, రవికుమార్, అంగన్వాడి టీచర్లు సురేఖ, మాధవి, ఆశ వర్కర్ లావణ్య, సిఆర్పి సత్యకుమారి, సోమారపు గంగయ్య, బత్తిని పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త

## బడిడు పిల్లలను బడిలో చేర్పించండి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



వీర్నపల్లి మండలంలో ముమ్మరంగా ప్రో జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఉచితంగా అందుతాయని ప్రైవేట్ పాఠశాలలకు దిటుగా ఆంగ్లబోధన క్రమశిక్షణతో పాటు అనుభవంతో కూడిన ఉత్తమ ప్రభుత్వ ఉపధ్యాయులచే విద్యాబోధన చేయబడుతుందని తెలియజేస్తూ పాఠశాల విద్యాకమిటీలు ప్రజాప్రతినిధులు, మహిళ సంఘాలు ఉన్నత విద్యావంతులు అలోచించి ప్రభుత్వ బడుల బలోపేతనికి కృషి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి అన్ని వసతులు సమాకుర్చుతోందని మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న బడిడు పిల్లలను తమ తల్లితండ్రులు ప్రభుత్వా పాఠశాల్లోనే చేర్పించాలని ఉపాధ్యాయులు ప్రతి పల్లెకు తిరుగుతూ ప్రచారం చేస్తూ తమతమ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి గ్రామాల్లో ప్రచారం చేస్తూ బడి బాట కార్యక్రమన్ని నిర్వహించడం జరుగుతుంది

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా చర్యలు

*సిరిసిల్ల బ్యూరో , జూన్ 09, ప్రభాతవార్త*

మహిళలను కోటిశ్వరులు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం పై మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు సీజన్ నందు జిల్లాలో మహిళా సంఘాలకు 190 కోనుగోలు కేంద్రాల బాధ్యతలను కలెక్టర్ అప్పగించడంతో రికార్డు స్థాయిలో 470 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. . ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ అన్నారు. యాసంగి సీజన్ లో మహిళలకు దాదాపు 7 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ వచ్చిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే ధాన్యం కొనుగోలు సీజన్ నందు మహిళా సంఘాలకు 220 కంటే ఎక్కువ కోనుగోలు కేంద్రాల అప్పగిస్తామని అన్నారు.రవాణా, హామాలీ సమస్య పరిష్కారం కోసం మహిళలు ముందస్తుగా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు యాసంగి సీజన్ నందు మహిళా సంఘాలతో ఎటువంటి సమస్య రాలేదని,



భవిష్యత్తులో కూడా ఇదే పని తీరు కోనసాగించాలని కలెక్టర్ సూచించారు.మహిళలకు విత్తనాలు, ఎరువుల లైసెన్స్ కూడా అందిస్తామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ,గతంలో ఎన్నడూ లేని విధంగా 192 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం వల్ల అధికంగా కమిషన్ లభించిందని, జిల్లా కలెక్టర్ తమ పై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ విజయవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. .ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, అదనపు డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు , సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



తాత ముత్తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములకు అధికారులు హద్దులు చూపాలని అనంతారం గ్రామ రైతులు సోమవారం ధర్నా చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ డెబ్భై ఏళ్ళ క్రితం నుండి సాగు చేసుకుంటున్న భూమిని అటవీ శాఖ భూములని అనడం ఎంత వరకు సమంజసం అన్నారు.ఇట్టి విషయం పై మండల తహసీల్దార్ కు రెండు సంవత్సరాల క్రితం నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నెలలు గడుస్తున్నా ఇప్పటికి కూడ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అటవీ శాఖ అధికారులు మరియు మండల సర్వయర్ ఇద్దరు సమన్వయంతో కలిసి పట్టా భూములకు మరియు ప్రభుత్వ భూములకు హద్దులు నియమించాలని లేని పక్షం లో రానున్న రోజుల్లో తీవ్ర ఉద్యమాలు చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అక్కెం ఎల్లయ్య, చొప్పరి ఎల్లయ్య, ఆకుల ప్రభాకర్, దారవేణి నరేందర్, గండికోట తిరుపతి,గరిగే మీనయ్య,అక్కెం రాజకుమార్, మల్యాల మల్లేశం,జక్కుల స్వామి,జక్కుల రాములు, అక్కెం మల్లేశం, దాసరి నర్సవ్వ,అక్కెం దేవయ్య, రాగుల రాము,గరిగే హరీష్, మల్యాల పర్శరాములు పాల్గొన్నారు.

## కేంద్ర సాయ మంత్రి చొరవతో సిసి రోడ్డు పనులు షురూ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభమైనట్లు అధ్యక్షుడు అనిల్ పేర్కొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద సోమవారం ఆరెపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షుడు గడ్డం కొండల్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి, మండల నాయకులు గోజగాని శంకరరావు, చింతలపల్లి మోహన్ రెడ్డి, కార్యదర్శి మరిజ రమేష్, యాద సంపత్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కు ఎన్ హెచ్ ఆర్ సి ఫిర్యాదు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఇల్లంతకుంట మండలంలో ఉన్న పలు సమస్యలు తీర్చాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు జాతీయ మానవ హక్కుల కమిటీ విన్నవించింది.సోమవారం జరిగిన ప్రజావాణిలో ఎన్ హెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర ఈసీ సభ్యులు అన్నాడి సత్యనారాయణరెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దేవేందర్ ఫిర్యాదు చేశారు. గ్రామాల రహదారులు మరియు అక్రమ ఇసుక రవాణా, అటవీ భూములు ఆక్రమణలాంటి సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.రైతుల భూములు గల్లంతైన నెంబర్ల గురించి వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## డప్పు చప్పుళ్లతో బడి బాట కార్యక్రమం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని కంది కట్కూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు కాలనీ వీధుల్లో వినూత్న ప్రయత్నంగా బడిబాట డప్పుల దండోర నిర్వహించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నిర్మల,మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్వాడి టీచర్ లక్ష్మీ ౣ,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బిగుల్ల విజయ్,న్యాత తిరుపతి, న్యాత అశోక్,స్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

**.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి అధికారులు,నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు.అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వానిది అంటూ పేర్కొన్నారు.ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని,నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,రాపెల్లి ఆనందం,లింగాల భూపతి,సుద్దాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఆసానీ సత్యనారాయణ రెడ్డి,సామల గణేష్,సుద్దాల కరుణాకర్ గౌడ్,కొడం రమేష్, హనుమంత రెడ్డి,భాస్కర్ రెడ్డి,కిన్నెర నాగేంద్రం, మచ్చ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి...

## -- మండల విద్యాధికారి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని 26 గ్రామాల్లోని బడి బయట ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి



శోభారాణి అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్, కనపర్తి గ్రామాల్లో బడి బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి శిక్షణ కలిగిన ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలను చేర్పించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వీణవంక, నర్సింగాపూర్, కనపర్తి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్కాలర్‌షిప్ కు ఎంపికైన ఉప్పల్ బాలిక మహ్మద్ మాహీన్

కమలాపూర్, ప్రభాత వార్త:

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహ్మద్ మాహీన్ జాతీయ స్కాలర్‌షిప్ కు ఎంపిక అయింది. ఈ స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకున్న వేల మంది విద్యార్థుల్లో కేవలం 64 మందిని మాత్రమే జాతీయ స్థాయిలో ఎంపిక చేయగా అందులో ఉప్పల్ బాలిక మాహీన్ ఒకరు కావడం విశేషం.



ఈ స్కాలర్‌షిప్ ద్వారా మాహీన్ కు నెలకు రూ. 1,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ. 48,000 ఆమె అకౌంట్లో జమ అవుతుంది. మాహీన్ ఈ స్కాలర్‌షిప్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. వాణి, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. మహీన్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె పై చదువులు చదవడానికి ఈ స్కాలర్‌షిప్ ప్రోత్సాహంగా ఉంటుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు, గ్రామస్థులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

# పలు వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐదవ, ఏడవ వార్డుల్లో సోమవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. రెండు వార్డుల్లో ఉన్న బతుకమ్మ సొల్లు, చిలుకవాగు ల వద్ద రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ చేశారు. రోడ్లకు అడ్డుగా పెరిగిన చెట్లను ట్రిమ్మింగ్ చేయడం చేసి, చిలుకవాగు లో నీరు వెళ్ళకుండా అడ్డుగా పెరిగిన గడ్డి మొక్కలను, తుమ్మ చెట్లను, చెత్త చెదారాన్ని జెసిబి యంత్రంతో తీసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, రవీందర్, రాజయ్య, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పాఠశాలల విలీనం మానుకోవాలి

## -- డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. రాజిరెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ప్రభుత్వం పాఠశాలల విలీనం మానుకోవాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. రాజిరెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో




డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వేణు మాధవ్ అధ్యక్షతన సెలవు నిబంధనలు ప్రభుత్వ ఉత్తర్వుల మీద అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాఠశాల నిర్వహణపై రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. రాజిరెడ్డి మాట్లాడుతూ సెలవు నిబంధనలు ప్రభుత్వ ఉత్తర్వుల మీద సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను మూసివేత దిశగా ఆలోచనలు చేస్తున్న ప్రభుత్వం అందులో భాగంగానే పాఠశాలలను కుదించాలనే కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది నిరుపేద ఎస్సి, ఎస్టి, బలహీన వర్గాలకు చెందిన పిల్లలని వారికి సమానమైన, నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అందుకోసం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదు తరగతులతో పాటు ఐదుగురు టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి రాంమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతి, చక్రధర్, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఇల్లందకుంట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు, రాగిణి, లహరి అనూష, ప్రవీణ, హరీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి సంజయ్ కి వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో క్రీడాకారుల సౌకర్యం కోసం, క్రీడాభివృద్ధి కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసినట్లు బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని కేంద్రమంత్రి స్వగృహంలో ఆయనను కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కాలేజీ గ్రౌండ్, హైస్కూల్ గ్రౌండ్ లు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాడ వెంకట్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, రాముల కుమార్, తూర్పాటి రాజు, సంపెల్లి సంపత్ రావు, కొలగాని రాజు, బైరెడ్డి రమణారెడ్డి, ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 30వరకు రేషన్ సరుకుల పంపిణీ 3 నెలలకు ఒకేసారి రేషన్ పంపిణి

## అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ఈనెలాఖరు (30.06.2025) వరకు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, రేషన్ కార్డుదారులందరికీ బియ్యం పంపిణీ చేస్తామని అడిషనల్ కలెక్టర్ లక్షీ ్మ కిరణ్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో వరదలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేస్తున్నదన్నారు. ప్రతి నెలా 15వ తేదీ వరకు రేషన్ సరుకులు ఇస్తారని, కానీ ఈ నెలలో మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్నందున జూన్ 30 వరకు బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. ఆహార భద్రత కారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున మూడు నెలలకు ఉచితంగా బియ్యం ఇస్తామని, అంత్యోదయ కార్డుదారులకు నెలకు 35 కిలోల చొప్పున మూడు నెలల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. అన్నపూర్ణ కార్డుదారులకు నెలకు 10 కిలోల చొప్పున మూడు నెలలకు ఉచితంగా బియ్యం పంపిణీ ఉంటుందన్నారు. అంత్యోదయ కార్డుదారులకు నెలకు ఒక కిలో చక్కెర చొప్పున మూడు నెలలకు పంపిణీ చేస్తామని, కిలోకు రూ. 13.50 కార్డుదారులు చెల్లించాలని అడిషనల్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రోడ్డెక్కిన ప్రజలు

## -- ఆర్డీవోకు వివిధ గ్రామాల ప్రజల వేడుకోలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణం - సిర్సపల్లి గ్రామ శివారులోని గుట్టల నడుమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామితో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను నిరసిస్తూ పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలంటూ వివిధ గ్రామాల ప్రజలు రోడ్డెక్కారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ పరిసర గ్రామాలైన రంగాపూర్, సిర్సపల్లి, మంతెనపల్లి, హుజురాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా సిర్సపల్లి నుండి బైక్ ర్యాలీగా వచ్చి హుజురాబాద్ ఆర్డీవోకు, తహశీల్దార్ కు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ మండలం సిర్సపల్లి సమీపంలో ఉన్న గుట్టలలో చెత్త నుండి వేరుచేసి విద్యుత్ ఉత్పత్తి పవర్ ప్లాంట్ ప్రైవేటు సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సంకల్పించిందని అన్నారు. హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే హుజురాబాద్ పట్టణంతో సహా 10 గ్రామాల ప్రజలు పలు రకాల వ్యాధులకు గురవుతారని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ఈ ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, ప్రతిరోజు వెయ్యి టన్నుల చెత్తను సేకరించి కరీంనగర్, వరంగల్ కార్పొరేషన్ల ఏడు మున్సిపాలిటి పరిధిలోని చెత్తను రోజు హుజురాబాద్ కు లారీల ద్వారా తరలిస్తారని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున చెత్త తరలుతుంటే ఈ ప్రాంత ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు రావడమే కాకుండా, వ్యవసాయం దెబ్బతింటదని, భూసారాలు దెబ్బతింటాయని, భూగర్భ జలాల దెబ్బతింటాయని, కిడ్నీ ప్రాబ్లమ్స్, హస్తమా ప్రాబ్లమ్స్, క్యాన్సర్స్, పర్యావరణం దెబ్బ తింటుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం నుంచి బూడిద లారీల రవాణా వల్ల నష్టపోయిందని, దానికి తోడు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యపరంగా నష్టపోతారని అన్నారు. ఆయా ప్రాంతంలో మినీ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాలకు విద్యుత్తు సప్లై ఏర్పడతాయని, ప్రజలు నష్టపోకుండా ఉంటారని, రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని, కాబట్టి ప్రభుత్వం పురాణాల్లోచన చేసి హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్, ఎల్లయ్య, ఎడ్ల సునియం విజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ తక్కళ్ళపల్లి వెంకట్రావు, మాజీ ఎంపిటిసి మన్యాల రాధమ్మ, పోల్సని రామారావు, వజీరు లక్ష్మోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి రవి, తునికి సమ్మయ్య, పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఇనకొండ తిరుపతి రెడ్డి, ఆడెపు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షి ంచారు.వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు,టాయిలెట్స్,కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు,ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.పాఠశాలలు ప్రారంభమవు తున్న ందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రజావాణికి 304 దరఖాస్తులు: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరి ంచాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్,జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు,ఆర్డీవో మహేశ్వర్,డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.



## యువ వికాసం పథకంలో కాంగ్రెస్ పార్టీ జోక్యం తగదు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో వైఖరి పై జిల్లా స్థాయి అధికారులు సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముట్టడి కి యత్నించడంతో పోలీసులు అరెస్ట్ చేశారని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ ముట్టడికి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందించే క్రమంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని,ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారుల ఎంపికలో జిల్లా వ్యాప్తంగా అనేక అవతకవలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు.చిగురుమామిడి మండలంలో పూర్తిగా అధికార పార్టీ కాంగ్రెస్ కనుసన్నల్లోనే లబ్దిదారుల ఎంపిక జరగడంతో అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని,అర్హులైన వారిని ఎంపిక చేయాల్సిన చిగురుమామిడి ఎంపిడీవో తన చాంబర్ లో అర్ధరాత్రి వరకు కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టుకుని లబ్దిదారులను ఎంపిక చేయడం వివాదాస్పదమైందని,ఎంపిడీవో స్థాయి అధికారి ఓ కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరించడం సిగ్గుచేటని,లబ్దిదారుల ఎంపికలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా అధికారులు కూడా వారి విధులు సక్రమంగా నిర్వహించలేదని,ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ లబ్దిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల మితిమీరిన జోక్యంతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అంతటా నెలకొన్నాయని శ్రీనివాస్ ఆరోపించారు.లబ్ధిదారుల ఎంపికలో చిగురుమామిడి ఎంపిడివోపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటూనే అర్హులైన లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం పథకం పేరిట ఊరించినప్పటికీ ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూంలు ఇండ్లు నిర్మించినా పేదలకు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. పదేళ్ల పాటు పేదల సొంతింటి కల నెరవేలేక పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కళ నెరవేరుతుందనుకుంటే అర్హులకు అందకపోవడం బాధాకరమని,ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో స్నేహపూర్వకంగా కొనసాగుతున్నప్పటికీ పేద ప్రజలకు అన్యాయం జరిగితే సిపిఐ చూస్తూ ఊరుకోదని,పేదల పక్షాన అండగా నిలిచి సర్కారు మెడలు వంచేలా మిలిటెంట్ పోరాటాలకు సీపీఐ సిద్దమవుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్,గూడెం లక్షి ్మ,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,అందె చిన్న స్వామి, మావురపు రాజు, తేరాల సత్యనారాయణ,బామండ్ల పెల్లి యుగేందర్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్, మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శిలు ఎలగందుల రాజు,కయ్యం తిరుపతి,మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## 35 ఏళ్ల సుదీర్ఘ సేవలు అందించిన హోంగార్డు నర్సయ్యకు వీడ్కోలు

### సత్కరించిన పోలీసు కమిషనర్ గౌష్ ఆలం..

*కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:*

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధరలో విధులు నిర్వహించిన హోంగార్డు నర్సయ్య సోమవారం పదవీ విరమణ పొందారు. పోలీసు శాఖకు 35 సంవత్సరాల పాటు నిస్వార్థ సేవలు అందించిన నర్సయ్యకు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సీపీ హోంగార్డు నర్సయ్యకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సయ్య కి దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పి. వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమవారము మండల



కేంద్రంలోని పోలంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేష్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల సహకారం కావాలని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బుడిగ కొండయ్య గ్రామ శాఖ అధ్యక్షులు గుంటి మల్లేశం పత్ పెద్ది మల్లేశం సదానందం గారి పంచాయతీ కార్యదర్శి మధుమతి టెక్నికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

మండలంలోని తాడికల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



20042005 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం లక్షీ ్మ ప్రసన్న గార్డెన్లో జరిగింది. పాం ాశాలలో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. సందర్భంగా పలువురు మాట్లా డుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు సన్మానించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు జి. సదానందం ఉపాధ్యాయులు రామానుజన్, భాస్కరు, రాంప్రసాద్, పుల్లారెడ్డి, ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఎలాంటి అనుమతులు లేకుండా మానకొండూర్ లోని లింగాపూర్ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం ఉదయం 5:00లకు కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్లో పట్టుకున్నట్లు ఎల్ ఎం డి ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. నిందితులైనా పిట్టల శ్రావన్ డ్రైవర్ మానకొండూర్, కొమ్ము అనిల్ లింగాపూర్ ఓనర్, ఏలేటి నరేష్ ఓనర్, డ్రైవర్ లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని పట్టుకున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని ఎల్ యం డి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసు చేయడం జరుగుతుందని ఎల్ యం డి ఏస్ ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు..

# చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో.. ఐఈడి పేల్చిన మావోయిస్టులు...

**ఏఎస్పి మృతి.. డిఎస్పి, సిఐ, ఎస్సై.. 12మంది సిబ్బందికి తీవ్రగాయాలు..**

**సుక్మా జిల్లాలో భయం.. భయం...**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా, బీజాపూర్, దంతెవాడ, అంబుజ్‌ముడ్, బస్తర్, నేషనల్ పార్క్, కర్రెగుట్టలు దండకారణ్యంలో గత సంవత్సర కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధేశాలతో మావోయిస్టు నక్సల్స్ ఏరివేతలో ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తూ, పోలీసులు రోజురోజుకు ముందడుగు వేస్తుండడంతో బీతిల్లిపోయిన మావోయిస్టు దండకారణ్య బలగాలు, ప్లాటూన్‌లు ఒక్కసారిగా రగిలిపోయాయి. వారం రోజుల వ్యవధిలోనే కేంద్ర కమిటీ మావోయిస్టు నంబాల కేశవరావు అలియాస్ సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారాపు ఆడేల్లు అలియాస్ భాస్కర్, మరికొంత మంది సభ్యులు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో ప్రతికార దాహంతో రగిలిపోతున్న మావోయిస్టులు కేశవరావు మృతికి నిరసనగా ఈ నెల 10న బంద్‌కు పిలుపునిచ్చారు. దీనితో బంద్‌ను విచ్ఛిన్నం చేయడానికి దండకారణ్యంలోని

ఆదివాసీ ప్రాంతాలలో పోలీసులు డేఘా కన్ను వేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని తారురోడ్లపై వాహనంలో ప్రయాణిస్తుండగా సోమవారం మావోయిస్టు నక్సల్స్ చత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా కొంట ఎర్రబోర సమీపంలో ఐఈడి పేల్చడంతో పెట్రోలింగ్‌కు వెళ్తున్న పోలీస్ వాహనంలో సుక్మా జిల్లా అడిషనల్ ఎస్పి ఆకాష్‌రావు గిరిపుంజే అక్కడిక్కడ మృతి చెందగా, మరో డిఎస్పి, సిఐ, ఎస్సైలతో పాటు 12మంది భద్రత సిబ్బంది తీవ్రంగా గాయాలు కావడంతో హుటాహుటిన సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోకి తరలించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన ఎస్సై పరిస్థితి విషయంగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. సంఘటన స్థలం నుండి ఏఎస్పి ఆకాష్‌రావును మెరుగైన వైద్యంకోసం ఆసుపత్రికి తరలించిన ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించడంతో, చత్తీస్‌ఘడ్ పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.

నేషనల్ పార్క్ దండకారణ్యంలో సుమారు వారం రోజులుగా జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్‌లో పట్టుబడిన మావోయిస్టు నేతలను కాల్చి చంపారన్న పౌరహక్కుల సంఘం నాయకుల ఆరోపణలతో చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో మావోయిస్టు పోలీస్ భద్రత బలగాల మధ్య తీవ్ర ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. చాలా కాలంగా శాంతి చర్చలకు మావోయిస్టు కేంద్ర, రాష్ట్రాల నాయకత్వాలు ఒకటికి నాలుగుసార్లు, నాలుగు మెట్లు దిగివచ్చిన, ఎన్నిమార్లు ప్రకటనలు చేసిన శాంతి చర్చలు అన్న పదాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పుచుపుల్లగా పక్కన పడేయడంతో, ప్రతికార వాంఛలతో రగిలిపోతున్న మావోయిస్టు దండకారణ్య ప్లాటూన్ బలగాలతో పాటు దండకారణ్యంలోని మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు నేత, పిపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్జిఏ) మొదటి బెటాలియన్ చీఫ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్న హిడ్మా అలియాస్ సంతోష్ అలియాస్ విలాస్ తన అంతరంగిక యాక్షన్ టీం సభ్యులతో కలిసి, కొద్ది రోజులుగా దండకారణ్యంలో ఎత్తులు, జిత్తులతో చేస్తున్న ప్రయత్నాలలో భాగంగానే సుక్మా జిల్లా కొంట ఎర్రబోర సమీపంలో వ్యూహాత్మకంగా అమర్చిన ఐఈడి బందు పాతరలను పేల్చి వేసినట్లు పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. మోస్ట్ వాంటెడ్ గెరిల్లా మిలిట్రి శిక్షణలో ఆరితేరిన హిడ్మా వేలాది కిలోమీటర్లు దండకారణ్యాన్ని సుమారు 20వేల మంది బద్రత బలగాలతో సంవత్సర కాలంగా అడవిని జల్లెడ పడుతున్న ఆవగింజంతలో మెరుపు వేగంతో తప్పించుకుని పోతున్నాడే తప్ప.. ఆయనను చూసిన పోలీస్ భద్రత సిబ్బంది లేరు. వారం రోజుల క్రితం కొత్తగా దొరికిన హిడ్మా ఫోటోను పోలీసులు మీడియాకు విడుదల చేయడం జరిగింది. హిడ్మా బెటాలియన్‌లో గతంలో పనిచేసిన కొంతమంది మహిళలు, పురుషులు పలు కారణాల వల్ల పార్టీ నుండి బయటకు రావడంతో అక్కడి రాష్ట్ర యంత్రాంగం వారికి శిక్షణ ఇచ్చి, పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ చేసి ఆయుధాలు ఇవ్వడంతో, హిడ్మా కదలికలపై వారు డేఘా చూపుతో నిఘా వేసి శోదిస్తున్న, హిడ్మా తప్పించుకుని తిరుగుతున్నాడని, ఆయనతో పనిచేసిన అనుభవం తమకు ఉందని, పలువురు మహిళ బస్తర్ పోలీసులు నేషనల్ పార్క్ ప్రాంతంలో, హిడ్మా పనితీరుపై మీడియాకు అనేక అంశాలు వెల్లడించారు. సోమవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనపై చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. గాయాలపాలైన పోలీస్ సిబ్బందికి మెరుగైన కార్పోరేట్ వైద్యాన్ని అందిస్తున్నారు. ఐఈడి పేల్చిన మావోయిస్టుల కోసం పోలీస్ బలగాలు అరణ్యంలో ముందుకు దూసుకుపోతుండడంతో, ఆదివాసీ గుడాలలో తీవ్ర ఆందోళనలు చెలరేగుతున్నాయి. మావోయిస్టులు బంద్ పిలుపుచ్చిన 10వ తేదికి ముందే ఐఈడి పేల్చి పోలీస్ అధికారిని బలిగొనడంపై పోలీసులు జీర్ణించుకోలేకపోతున్నారు. దండకారణ్యంలో ఎక్కడో ఏం జరుగుతుందోనన్న భయంతో ఆదివాసీ గుడాలు బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నాయి.












# ప్రభుత్వం వెంటనే.. వికలాంగులకు ఆరువేల పెన్షన్ ఇవ్వాలి.. జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు 4వేల నుండి 6వేల రూపాయల పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం యేడాదిన్నర కాలం గడిచిన ఈరోజు వరకు పలు రూపాలలో ఉన్న వికలాంగులకు నయాపైస పెంచకపోవడాన్ని జిడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా తప్పుపట్టారు. సోమవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచారణకు అమోదయోగ్యంకానీ, వందలాది హామీలు అధికార దాహంతో ఇచ్చిందని, ఏ వర్గం ప్రజలకు ఏది ఇచ్చిన సృష్టిలో అనేక రకాల అంగవైకల్యాలుగా ఉన్న శాపగ్రస్తులుగా ఉన్న వికలాంగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే 6వేల పెన్షన్ వారికి మంజూరు చేస్తే.. నెలకు సరిపడ విధంగా సమాజంలో తలెత్తుకుని జీవిస్తారని, కుంటి, గుడ్డి, మూగ, చెవుడు, చేతులు లేనివారు, కాళ్లు లేని వారు ఇతర అనేక రుగ్మతలతో అంగవైకుల్యంతో సమాజంలో నిత్యం నిరాధరణకు గురవుతూ, దినము ఒక గండంగా జీవిస్తున్న వికలాంగులకు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మానవత దృక్పథంతో వికలాంగులకు తక్షణమే రెండు వేల

రూపాయలు పెంచి 6వేల రూపాయలు ఈ మాసం నుండి చిత్తశుద్దితో వెంటనే అమలు చేయాలని వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



# హుజూరాబాద్ వార్త



## బడిబాటకు విశేష స్పందన..

**కరపత్రాలు, బ్యానర్లతో గడప.. గడపకు ప్రచారం..**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యాసంవత్సరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణలోకి తీసుకుని, ఈ నెల 2వ తేది నుండి జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడంతో ఈ బడిబాట కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో చేపడుతున్న విద్యార్థుల నమోదు కార్యక్రమానికి గ్రామగ్రామాన విశేష స్పందన లభిస్తుంది. అందులో భాగంగానే సోమవారం బడిబాట కార్యక్రమంలో హుజురాబాద్ మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్ మండల ప్రజాపరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో ఇంటింటా కరపత్రాలను పంచుతూ, డోర్ పోస్టర్లు వేస్తూ, తల్లిదండ్రులను 5సంవత్సరాలు దాటిన బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేయడంతో గ్రామంలో విశేష స్పందన లభిస్తున్నది. పద్మశాలి వీధిలో ఆ సంఘం నాయకులు వీ రమేష్ ప్రత్యేక చొరవ తీసుకుని, పలువురు విద్యార్థినీ, విద్యార్థుల పేర్లను నమోదు చేయించారు. సర్కారు బడిలో చక్కటి మధ్యాహ్న పౌష్టిక భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు, రెండు జతల బట్టలు, బూట్లు అనేక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ సదావ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు శారద విజ్ఞప్తి చేసారు. వేలాది రూపాయలు వెచ్చించి, మీదిమీది మెరుపులకు ఆకర్షితులై ప్రైవేట్ పాఠశాల మోజులో పడవద్దని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## "" వార్త కథనానికి " స్పందన

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపీడీవో పరిశీలన

కమలాపూర్, ప్రభాత వార్త: అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనే శీర్షికన ఈనెల 8వ తేదిన వార్త పత్రికలో ప్రచురించిన కథనానికి ప్రభుత్వ అధికారుల నుండి స్పందన లభించింది. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు పరిశీలించారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కమలాపూర్ మండల కేంద్రంలో 350, గూడూరు గ్రామంలో 50, మర్రిపల్లి గూడెంలో 50 ఇళ్లు మొత్తం 450 ఇళ్లను ఎనిమిది సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. అయితే ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగా మధ్యలోనే ఆగిపోయింది. వీటిలో 30 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రెస్ మిత్రులకు కేటాయించడం జరిగింది. ఈ సమస్య పట్ల హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు త్వరితగతిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర గృహ నిర్మాణాశాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ లతో అలాగే హనుమకొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న శానిటరీ ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఈ పనులు పూర్తి కావడంతో అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులైన పేదలకు అందించబడనున్నాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వాణి జిఎస్ఎల్ అధ్యక్షులు కంభంపాటి ప్రసాద్, గూడెపు మొగులయ్య, కూచన నర్సింగం తదితరులు పాల్గొన్నారు.




వార్త

# క్రమశిక్షణతో కృషి చేస్తేనే లక్ష్యాలు సాధ్యం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**సిఎస్ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు**

గోదావరిఖని, ప్రభాతవార్త:





క్రమశిక్షణతో కృషిచేస్తేనే లక్ష్యాలు సాధ్యమవుతాయని, యువత కష్టపడి లక్ష్యం దిశగా సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం గోదావరిఖనిలోని సిఎస్ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచితశిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టీపీసీ రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ మాసం నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140 మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని అన్నారు. రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అగ్ని వీర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గత 2 నెలలుగా శిక్షణ శిబిరంలో అలవర్చుకున్న క్రమ శిక్షణ జీవితంలో కొనసాగించాలని కలెక్టర్ యువతకు సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్షలో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ జిఎం ప్రవీణ్ చౌహన్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



## అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో సుల్తానాబాద్

**జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సుల్తానాబాద్ దూసుకుపోతుందని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సోమవారం తన నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో పెద్దపెల్లి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని సుల్తానాబాద్ లో అంబేద్కర్ చౌరస్తా నుండి డబుల్ లైన్ రహదారి, ఐబి నూతన కాంప్లెక్స్ భవన సముదాయము, పూసల రోడ్డులో డివైడర్ సెంట్రల్ లైటింగ్, అన్ని కాలనీల్లో సిసి రహదారులు, వాటర్ ట్యాంకులు, రైల్వే స్టేషన్ ట్రాకు పనులన్నీ కాంగ్రెస్ హయాంలో శరవేగంగా పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన మంత్రులు వివేక వెంకట్ స్వామి, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో ఇంకా సుల్తానాబాద్ అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, దన్నాయకు దామోదర్ రావు, పన్నాల రాములు, చిలుక సతీష్, రాజలింగం, వలస నీలయ్య, గాదాసు రవి, చింతల రాజు, ఎండి రఫీక్ , మేకల పోశాలు, మోబిన్, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**డిప్యూటీ సిఎంను కలిసిన కోరిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి కోరారు. ముందుగా డిప్యూటీ సిఎంకు శాలువా కప్పి సన్మానించారు. సింగరేణిలో దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న మారుపేర్ల మార్పు సమస్యపై వారు కూలంకషంగా చర్చించారు. అనంతరం సమస్యలపై డిప్యూటీ సిఎంకు వినతి అందజేశారు. సిఐఎల్ ఉద్యోగుల తరహాలో సింగరేణిలో కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, సొంతింటి కలను పథకాన్ని అమలు చేయాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డు నియమాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగం నుండి తొలగింపబడిన మైనింగ్ సిబ్బందికి ఒక్కసారి అవకాశమివ్వాలని, హైదరాబాద్‌లో 100 రోజుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని తదితర సమస్యలపై ఈ వినతి ద్వారా కోరారు. వీటికి డిప్యూటీ సిఎం సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని జనక్ ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా అమ్మ నాన్నకు ప్రేమతో బృహత్తర సత్కారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవించేందుకు అమ్మ నాన్నకు ప్రేమతో అనే బృహత్తర సత్కార కార్యక్రమాన్ని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని బృందావన్ గార్డెన్స్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల కరస్పాండెంట్లకు మెమోంటోలు అందజేసి, శాలువాతో సన్మానించారు. విద్యార్థులచే వారి తల్లిదండ్రుల పాదాలకు పూలు చల్లించి పాదాభివందనం చేయించారు. అమ్మ ఇచ్చిన జీవం, నాన్న ఇచ్చిన ధైర్యం, గురువులు ఇచ్చిన జ్ఞానం నా ఈ విజయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను సన్మానించడం అనేది చదువుల తల్లిని సత్కరించినట్లే అన్నారు. గతంలో కూడా ఇలాగే అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గౌరవించడం జరిగిందని, ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, పిడుగు కృష్ణ, తడగొండ నర్సన్న, బిజెపి మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ, మిట్టపల్లి సతీష్, బోడకుంట సుభాష్, నాయకులు కోడూరి రమేష్, అందె రాజకుమార్ చారి, జక్కన బాలు, కళ్యాణ్, కుడుముల సంజీవ్, సిలువేరి అంజి, కందే సాగర్, జక్కుల ప్రవీణ్, పద్మ, ఏసు లత తదితరులు పాల్గొన్నారు .

## డిఈఓకు జార్జిరెడ్డి పిడిఎస్‌యు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని, నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి డిఈఓ మాధవికి జార్జిరెడ్డి పిడిఎస్‌యు నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనిఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రత్న నరేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు హరీష్, నరసింహ, సిద్ధూ, శివమణి, సాయి విష్ణు, కార్తీక్ పాల్గొన్నారు.

## సెక్టార్ 2 సింగరేణి స్కూల్‌ను తనిఖీ చేసిన కార్పొరేట్ జిఎం


ఎడ్యూకేషన్ గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి సెక్టార్ 2 పాఠశాలను కార్పొరేట్ జిఎం ఎడ్యూకేషన్ గుండా శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగరేణి ఉన్నత పాఠశాల పరిసరాలను ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని, పాఠశాల పరిసరాలు ఎటు చూసిన పచ్చదనంతో నిండి ఉండేలా విరివిగా అధిక సంఖ్యలో మొక్కలను నాటాలని సూచించారు. పరిసరాలని ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని ఎక్కడ కూడా చెత్త చెదారం లేకుండా ఉంచాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, సీనియర్ పిఒ హనుమంత రావు, సివిల్ సూపర్ వైజర్ రాంచందర్ పాల్గొన్నారు.

## బీమా చెక్ పంపిణి

కాల్వ శ్రీరాంపూర్,ప్రభాతవార్త:



మండలకేంద్రానికి చెందిన చెప్పాల పవన్ కుమార్ ఇటీవల ప్రమాదంలో మరణించాడు. అతని కుటుంబానికి ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ మృతుని భార్య స్వరూప కు 10 లక్షలు చెక్కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1000 రూపాయలు తో పర్సనల్ ఆక్సిడెంట్ పాలసీ ముందు చూపుగా పాలసీ తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ మేనేజర్ వెంటేశ్వరులు కాల్వ శ్రీరాంపూర్ బ్యాంక్ మేనేజర్ నవీన్ కుమార్ మరియు ఎస్బిఐ ఇన్సూరెన్ సిబ్బంది రూప్ సింగ్ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 30 వరకు రేషన్ గడువు పొడిగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ బియ్యం జూన్ మాసంలో మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేస్తున్నందున గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

చొప్పదండి ప్రభాతవార్త,



అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతోమాట ్లాడారుచొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. 2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (201516 నుండి 201920 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించామన్నారు. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించా అని పేర్కొన్నారు వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేశామన్నారు 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను గా మార్చమన్నారు 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైందని ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుందని తెలిపారు ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న అని పేర్కొన్నారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను క కేటాయిస్తామన్నారు మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి అవసరం ఉందన్న మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీగారి ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించి నామని అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు అని తెలిపారు. అందులో భాగంగానే చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 కేఎల్ ఈ ఎల్ బి ఆర్ , ఈ ఎల్ ఎస్ ఆర్ లను ఏర్పాటు చేశామనిఅన్నారు. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తామని తెలిపారుచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. అని చొప్పదండి శాసనసభ్యులు సత్యం తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు నిజానపురం చందు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి బిజెపి నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ చేపూరి సత్యనారాయణ గౌడ్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి పలువురు కాంగ్రెస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## కొండగట్టు వద్ద జరిగిహత్య కేసులో 8 మంది అరెస్ట్

### నిందితుల్లో ఇద్దరు మైనర్ బాలురు వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పి

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం కొండగట్టు దిగువ ప్రాంతానికి చెందిన ఉప్పు రమణారెడ్డి (29) ని హతమార్చి కొండగట్టు మెట్ల దారి సమీపంలో కందకంలో పాతిపెట్టిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు, ఈ మేరకు సోమవారం జగిత్యాల డిఎస్పి రఘు చందర్, సి ఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్ లతో కలిసి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు, కొండగట్టుకు చెందిన రమణారెడ్డి పై రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ దొంగతనాలు పై 47 వరకు కేసులు ఉండగా, రమణారెడ్డి కి కొండగట్టుకు చెందిన బండి సిద్దు కు గతంలో గొడవలు ఉండేవని, ఈ క్రమంలో ఈ నెల 2 న సిద్దు హాల్దీ ఫంక్షన్ ఉండగా అతని ఇంటికి వెళ్లిన రమణారెడ్డి గొడవ చేసి సిద్దు స్నేహితులను చంపుతామని బెదిరించినట్లు, అదే రోజు సిద్దు అతని స్నేహితులు కూడా రమణారెడ్డిని చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో గొడవ జరిగినట్లు, ఈ విషయంలో మాట్లాడుకుందామని చెప్పి మెట్ల దారి వద్దకు బైక్ పై తీసుకెళ్లి రమణారెడ్డిని కొట్టి బండరాయితో తలపై బాది హతమార్చిన తర్వాత శవాన్ని ఉపాధి హామీ కంద కంలో పాతిపెట్టినట్లు డిఎస్పి వివరించారు, ఆదివారం రోజు శవాన్ని వెలికి తీసి పూర్తి విచారణ జరపగా ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి రఘు చందర్ తెలిపారు, కాగా, ఈ హత్య కేసులో నిందితులైన బండి సిద్ధూ అలియాస్ సిద్ధార్థ(28) తోపాటు అతని స్నేహితులైన చింతల కోటి వినయ్ (24) పస్తం ఈశ్వర్ (21) దాసరి ఆకాష్ (20) మంచినీళ్ల ఆ జయ్(19) పంజాల మధు (30) లతోపాటు మరో ఇద్దరు మైనర్ బాలురు లను అరెస్టు చేసి వారి వద్ద మట్టితో పూడ్చిన పార, 9 సెల్ ఫోన్లు, పల్సర్ బైక్ లను స్వాధీనపరచుకొని అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు, సమావేశంలో కొడిమ్యాల, పెగ డపల్లి ఎస్ ఐ సందీప్, రవీందర్ కుమార్ లు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

చొప్పదండి ప్రభాతవార

,మండల పరిధిలోనిచాకుంట గ్రామానికీ చెంధిన ఎడ్ల తేజసాయిశ్రీ (30) చికిత్స పొందుతూ మృతి చెందారని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి ఈ మేరకు పోలీసులు అందించిన వివరాల ప్రకారం... ఆమె భర్త ముందు రోజు రాత్రి ఇంటికి రాలేదని తన భర్త జగన్ తో గొడవ పడి క్షణికావేశం లో మనస్తాపంతో ఈనెల 6నఉదయం 08:30 గంటలకు గడ్డిమందు తాగి, కరీంనగర్ లో ఉన్నా ఆమె చిన్నమ్మ కి ఫోన్ చేసి చెప్పగా 108 లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోనిఓమేగా ప్రైవేట్ హాస్పిటల్‌లో చెరిపించగా, తేజసాయిశ్రీ చికిత్స పొందుతు సోమవారం మృతి చెందారని తెలిపారు. మృతురాలికి ఒక పాపా, ఒక బాబు ఉన్నారు మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు మార్చురీ కి చొప్పదండి తహసిల్దార్ ఈ నవీన్ కుమార్, చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డిచేరుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు తేలిపారు.

## భూ సమస్యల నివారణ కోసమే రెవెన్యూ సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త,




భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని మండల తహసీల్దార్ పీ నవీన్ కుమార్ తెలిపారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడారు భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు సాధ్యమైనంత తొందరగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నయాబు తహశీల్దార్ వి శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జి మోహన్ రెడ్డి శ్రీ పాల్ సింగ్ రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా 262 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు

# చొప్పదండి వార్త



## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త,




జాతీయ లో ఖాతాలకు వివాదాలు కోర్టులో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి కోరారు కోర్టులో ఈనెల 14 వరకు ప్రతిరోజు లోకాదాల నిర్వహిస్తున్నారని దీనిని ఇరువర్గాలు రాజీవ్ మార్గానికి వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు ట్రాఫిక్ చలానా కేసులు ఎక్సైజ్ కేసులు సివిల్ తగదాలకు సంబంధించిన కేసులు బ్యాంకు సంబంధిత కేసులు చిట్ఫండ్ సంబంధిత కేసుల లో వర్గాలు రాజీ కుదురుచుకుంటే లోకాదాలత్తులు వినియోగించుకోవాలని కోరారు సమస్యలు జటుల చేసుకోకుండా పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని సూచించారు తెలంగాణ రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదరత్తులు నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలం గొర్రెగుండం తాజా మాజీ సర్పంచ్ సుంకే లచ్చయ్య తండ్రి పెద్ద నచ్చయ్య ఇటీవల మృతి చెందారు, విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ సోమవారం గొర్రె గున్నడ గ్రామానికి వెళ్లి తాజా మాజీ సర్పంచ్ సుంక లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు, కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మాజీ కో ఆప్షన్ నెంబర్ సభ్యులు అజారుద్దీన్, గొర్రె గుండం మాజీ ఉపసర్పంచ్ అన్నపు తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు జంబిరాజు కొండగట్టు మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, జున్ను సురేష్, నాయకులు రియాజ్, గడ్డ ్నమల్లారెడ్డి, వరుణ్ రావు, మనోజ్, చాప మహేశ్, రాజేందర్ పాల్గొన్నారు

## అడాస్ట్రా పాఠశాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడాస్ట్రా ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు ఒక దేశం బాగుపడాలంటే విద్యపైనే ఎక్కువ ఆస్కారం ఉంటుందని అన్నారు తీర్చిదిద్దాలని సూచించారు అడాస్ట్రా పాఠశాల యాజమాన్యం డాక్టర్ ముద్దం నరేష్ ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ డి సి సి వర్కింగ్అధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురంచందు నాయకులు పెరుమండ్ల గంగాగౌడ్ కొట్టే అశోక్ బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ పలువురు బిజెపి నాయకులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# నిరుపేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ స్వంత ఇంటి కోసం పదేళ్ల కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసిన వారి కల నేడూ నెరవేరుతుంది.గతంలో పేదలకు ఇందిరమ్మనే ఇల్లు ఇచ్చింది.లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చల్లగా ఉండాలని కోరుకుంటున్నారు.దేశంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు అన్నారు.పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన గ్రామాల్లో ఇప్పటికే నిధులు వారి ఖాతాల్లో జమ అయ్యాయి.కొందరు కావాలని ప్రభుత్వాన్ని బాధనం చేస్తున్నారు. ఎవరో చెప్పే మాటలు నమ్మకండి.ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పండుగల చేసుకొంటే చూసి తట్టుకోలేక పోతున్నారు.ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇల్లు బిల్లులు మంజూరు చేయడం జరుగుతుంది.పేదల స్వంత ఇంటి కల నెరవేరుతుంది. చూసి ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు.కొంత మంది కావాలని ఇందిరమ్మ ఇళ్ల కు ముగ్గు పోస్తే డబ్బులు రావని చెప్తున్నారట.వారు చెప్పే మాటలు నమ్మకండి నేను మీకు వున్న ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సూచాలనతో జిల్లా కలెక్టర్ నా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుతుంది.గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు.ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం



జరిగింది.పేదలకు అపన్న హస్తనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుంది.దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది.త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రుద్రంగి వచ్చినప్పుడు అదనంగా 1750 ఇల్లు మంజూరి చేశారు.ప్రతి లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలి.ప్రతీ పేద వారి కల స్వంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది.వచ్చే దసరా దీపావళి మి స్వంత ఇంట్లో జరుపుకోవాలి.ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, రుద్రంగి ఏ ఎం సి చైర్మన్ చిలుకల తిరుపతి, సెక్రటరీ రాందాస్, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య, బైరే గంగ మల్లయ్య, తర్రె మనోహర్, పల్లి గంగాధర్, గండి నారాయణ, సూర యాదయ్య, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## భూభారతి రెవెన్యూ సదస్సులకు భారీ స్పందన

చందుర్తి జూన్ 9 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి,సనుగుల గ్రామాల్లో సోమవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులకు భారీ స్పందన లభించింది, ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. చందుర్తి మండలంలో బండపల్లి లో 129, సనుగుల గ్రామంలో 80 వివిధ భూ సమస్యలపై మొత్తం 209 దర ఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు,ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అంజాత్ సిబ్బంది కార్తీక్, తిరుపతి,హరీష్, శ్రీకాంత్ శివ, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రభాత వార్త కోనరావుపేట:



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన 56 మంది లబ్ధదారులకు 18 లక్షల 37 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులనులబ్ధిదారులకు పంపిణీ చేశారు..ఈసందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూదేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గామారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతరరాష్ట్రాలకుస్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికిముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో. మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరోజు పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి తదితరులు పాల్గొన్నారు

## మల్యాలలో వాహనాల తనిఖీ

చందుర్తి జూన్ 9 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఎస్సై జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు, వాహనాల తనిఖీల్లో భాగంగా మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి, ఈ సందర్భంగా ఎస్ఐ, రమేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా వాహన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రమాదకరమైన లో లెవెల్ బ్రిడ్జి

**⦿పట్టించుకోని ప్రభుత్వం**

**⦿బిజెపి మండలఅధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ**

ప్రభాతవార్త కొనరావుపేట:

ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వంపట్టించు కోవడంలేదని బిజెపి మండలఅధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ అన్నారు సోమవారం మండల కేంద్ర శివారు ప్రధాన రోడ్డుపై ఉన్న లో లెవెల్ బ్రిడ్జినీ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శీతలవస్తులకు చేరుకున్న లోలెవెల్ బ్రిడ్జితో ప్రమాదకరంగా మరి వాహనదారులకు ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు అధికారులు రాష్ట్ర ప్రభుత్వంపట్టించుకోవడంలేదని ఈ లో లెవెల్ బ్రిడ్జిపై వాహనదారులు పడి కాళ్ల చేతులు విరిగి హాస్పిటల్ పాలైనా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపే లేదని వెంటనే ప్రభుత్వం వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మండల ప్రజల ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల భాజపా మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ భాజపా నాయకులు బైరుగోని సురేష్ ఎలక్షన్ కోకన్వీనర్ సురేష్ రావు విజయరాజు తిరుపతి శ్రీనివాస్ పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన బీడీ కార్మికులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి

**◗తహశీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన**

ప్రభాత వార్త కోనరావుపేట:

అర్హులైన బీడీ కార్మికులకు తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొనరావుపేట మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం తాసిల్దార్ వరలక్షి మికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులుమాట్లాడుతూ"ఎన్నికల ముందు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు అర్హులైన బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వలేదు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా, మాట నిలబెట్టుకోకపోవడం బాధాకరం" అని వ్యాఖ్యా నించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా మాట తప్పి మహిళా బీడీ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పిఎఫ్ ఉన్న అర్హులైన కార్మికులందరికీ నెలకు ..2,500 పెన్షన్ మంజూరు చేయాలి" అని వారు డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో సీఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, సుమారు 50 మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.



## యువత తప్పు దారి పట్టకుండా చూడవలసిన భాధ్యత తల్లిదండ్రులదే

**⦿ఎస్ఐ మోతిరామ్**

రుద్రంగి-ప్రభాతవార్త:



యువత తప్పుడు దారి పట్టకుండా చూ డాల్సిన బాధ్యత తల్లిదండ్రులు చూసు కోవాలని ఎస్ఐ మోతి రామ్ అన్నారు. సోమ వారం రాజన్న సిరి సిల్ల జిల్లా రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామాన్ని ఎస్ఐ మోతిరాం సందర్శించారు. ఎస్ఐ మాట్లా డుతూ.. గంజాయి ఎవరు సేవించిన శిక్షణ తప్పవని, గంజాయికి ఎవరన్న బానిస అయితే 100 కాల్ చేయగలరని చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే నకిలీ పత్తి విత్తనాల పై అవగాహన కల్పించారు. మోసపోకుండా ముందస్తు చర్యల గురించి ఎస్ఐ వివరించారు.

# ఆర్టిజన్ కార్మికులందరం ఐక్యంగా పోరాడుదాం

-కన్వర్షన్ చేయకుంటే ఉద్యమం తప్పదు
-జూన్ 18న భార్యా పిల్లలతో బహిరంగ సభకు రావాలి
-టివిఏసి జెఎసి రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ రావు, కన్వీనర్ వజీర్



పెద్దపల్లి, ప్రభాతవార్త:
ఆర్టిజన్ కార్మికులందరం ఐక్యంగా పోరాడు దామని టివిఏసి జెఎసి రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ రావు, కన్వీనర్ వజీర్ పిలుపునిచ్చారు. విద్యుత్ ఆర్టిజన్‌లను తక్షణమే కన్వర్షన్ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సోమవారం టివిఏసి పెద్దపల్లి జిల్లా జేఏసీ కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్టిజన్ కార్మికుల సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జూన్ 18న టీవీఏసి జేఏసీ సమ్మె నోటీసు అందించి హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభకు పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జిల్లా జేఏసీ కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించారు. ఆర్టిజన్ కన్వర్షన్ కొరకు జూన్ 18న నిర్వహించ నున్న సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా 20 వేల మంది ఆర్టిజన్లు భార్య పిల్లలతో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా ఐక్యతను చాటుతూ, అవసరమైతే సమ్మెలో పాల్గొనాల్సిన వస్తే సిద్ధంగా ఉండాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్క కార్మికుడికి జేఏసీ రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని, ఈ పోరాటానికి మేధావుల మద్దతు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. జేఏసీ చేస్తున్న ఉద్యమంపై కుట్రలు చేస్తున్న కొందరు యూనియన్ నాయకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న 20వేల మంది ఆర్టిజన్లను కన్వర్షన్ చేయడం వలన ప్రభుత్వంపై పెద్దగా భారమేమి పడదని, కన్వర్షన్ ను అమలు చేసిన తర్వాతే జూనియర్ లైన్ మెన్, సబ్ ఇంజనీర్లు, ఆఫీస్ సబార్డినేట్, తదితర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థలో రెండు రకాల రూల్స్ ఉండడం సరికాదని, వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ వినియోగదారుల సంఖ్య లక్షల్లో పెరిగిందని తెలిపారు. డిటిఆర్, పిటిఆర్ సంఖ్య వేల్లలో పెరిగాయని, ట్రాన్స్ కో, డిస్కంలో వేల కిలోమీటర్ల దూరం లైన్స్ పెరిగాయని, ఉద్యోగుల సంఖ్య పెరగలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం సత్వరమే స్పందించి 20వేల ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు నరేందర్, రఘునాథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐటియు నాయకులు వాగు నాయక్, పెద్దపల్లి జిల్లా జేఏసీ కన్వీనర్ మట్ట రాజు, జిల్లా నాయకులు ఎస్.రవి, సందీప్, ప్రభాకర్, ఏ.రవి, స్వప్న, జి.కిరణ్, బి.శ్రీనివాస్, లక్ష్మణ్, సుమన్, సత్యనారాయణ, ఆర్.శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, సాగర్, అంజి, అంజద్, తదితరులు పాల్గొన్నారు

# మంథని వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త:




మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973 1975 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండెల మారుతి కోరారు.సోమవారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈనెల 15 న మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్ లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు 2025 సంవత్సరం నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు ఆనాటి పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఈఆత్మీయ సమ్మేళనాన్ని వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల సుధాకర్‌రెడ్డి, కొమురవెల్లి విజయ్‌కుమార్,సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఇద్దరికి చూపు ప్రసాదించిన నేత్రదాత రాచర్ల పోచమ్మ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన రాచర్ల పోచమ్మ మరణించగా,సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షుడు డాక్టర్ కోండ్ర వేణు జాతీయ కార్యదర్శి మెరుగు. భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా, వారు స్పందించడంతో ఎల్ వి పి టెక్నీషియన గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోదండ్లు రాచర్ల శంకర్, కమల,రాజేశం, లక్ష్మి,రాజయ్య,శ్యామల, శ్రీనివాస్,లావణ్య ,కూతుర్లు అల్లుండ్లు గసిగంటి మల్లమ్మ,పోచమల్లు ప్రమీల, మల్లేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు,డాక్టర్ వేణు ,క్యాతం మల్లేశం ,మేరుగు సారంగం అభినందనలు తెలిపారు.

## టియుసిఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 8న జరిగిన జిల్లా ప్రథమ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా తోకల రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్‌తోపాటు గౌరవ అధ్యక్షులుగా గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గూడూరి వైకుంఠం, మార్త రాము లు, గొల్లపల్లి చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఆదేపు శంకర్, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కోశాధికారిగా ఇనుగాల రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుషిపాక దేవయ్య, మాటేటి పోషం,కలువల రాయమల్లు, కార్యవర్గ సభ్యులు గా మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, చిలుక రాజు, జి.నరేష్ మొత్తం 17 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని, స్కీం వర్కర్లందరికీ కనీస వేతనాలు చట్టప్రకారం హక్కులు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయకుండా నిలిపివేసిన జీవోలను వెంటనే గెజిట్ చేయాలని, పెద్దపల్లి జిల్లా పరిధి కార్మికులందరిని బి గ్రేడ్ పరిధిలోకి చేర్చి బి గ్రేడ్ వేతనాలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలని, పని గంటల పెంపు, అధిక పని భారాన్ని వెంటనే నిలిపివేయాలని తీర్మాణాలు చేశారు. జూన్ 20, 21 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటుకు కృషి రీజనల్ మేనేజర్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రాన్ని సందర్శించిన గోదావరిఖని రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ బృందం ఈ సందర్భంగా సోమవారం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయాన్ని సందర్శించినారు ఓదెల గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్, ఎటిఎం ఏర్పాటు కు కృషి చేస్తామని రీజనల్ మేనేజర్ రవీందర్ కుమార్ సింగ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అధికారులు , స్థానిక నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు తాటికొండ కృష్ణమాచారి తాటికొండ రమేష్ ముంజాల మధు రామచంద్రం లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

డిఈఓకు కార్యాలయంలో ఎబివిపి నాయకుల వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నిబంధనలకు విరుద్దంగా పాఠ్య పుస్తకాలు అమ్ము తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిఈఓ కార్యాలయం లో ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ సోమవారం వినతి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్య హక్కు చట్టం 2009ని తుంగలో తొక్కుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, పుస్తకాల మీద పాఠశాలల పేర్లు ముద్రించి యూనిఫామ్స్ అమ్ముతూ సరస్వతి నిలయాలలో వంటి పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చి డబ్బులు దండుకుని ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలల మీద, బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న పాఠశాలలను గుర్తించి వాటిని మూసివేయాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారం సందీప్, మోహన్, అరవింద్, విష్ణు తదితరులున్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ లో ఆయన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకె రామ్మూర్తి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకె అందజేసి, మంత్రిగా నియమితులైనందుకు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు కార్యకర్తలున్నారు.

## ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయరమణరావు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్య మేకలు గొర్రెలు ఇటీవల విద్యుత్ ఘాతానికి మరణించడంతో తెలంగాణ విద్యుత్ శాఖ ద్వారా ప్రభుత్వం నుండి రూ1,75,000 విలువ గల ప్రమాదభీమా చెక్కును విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి నష్టపోయిన రాజ కొమురయ్య కు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బాధితులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాలు నవంబర్ కల్లా పూర్తి చేయాలి

**మంత్రి దాసరి అనసూయ (సీతక్క)**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు నవంబర్ కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క), సిఎస్ కే.రామకృష్ణా రావులతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న 4 వేల జతల కుట్టు పనులు రేపటి వరకు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు బేస్మెంట్ స్థాయికి చేరుకున్నాయని, నవంబర్ 19 నాటికి వీటిని పూర్తి చేస్తామని అన్నారు. పెద్దపల్లి టౌన్ మధ్యలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు భూమి గుర్తించామని, హెచ్‌పిసిఎల్ ఫిజిబుల్ రిపోర్ట్ రాగానే ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి పదవి రావడంపై హర్షం

**◊ ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు**

ఎండపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంత్రి వర్గంలో అడ్లూరికి చోటు లభించి నందుకు గాను, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిస గోని సత్యం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు గుల్లకోటలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంమంత్రి స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎల్లప్పుడూ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని ఆయన పాలనలో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్రానికి మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా బోర్వెల్ పనులు

**▸ భారీ శబ్దంతో బీటలు వారిన పక్కా ఇల్లు**

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గజ్జెల నరేష్ అనువ్యక్తి తన ఇంటి ముందు బోర్ వేస్తున్న సమయంలో భారీ శబ్దంతో ఎదురుగా ఉన్న పెసరు వెంకటయ్య అనువారి ఇల్లు పగిలిపోయి పెద్దఎత్తున బీటలు వారి పగుళ్ళు ఏర్పడ్డాయి. ఈయొక్క సంఘటనతో భయభ్రాంతులకు గురైన వెంకటయ్య కుటుంబం ఏడుస్తూ ఇంట్లో నుండి బయటకు పరుగులు పెట్టారు. చుట్టు ప్రక్క ప్రజలు గుమ్మిగుడి బోర్ పనులను నిలిపివేసి సదరు వ్యక్తిని నిలదీయగా ఎలాంటి పోలీస్ కాంప్లైంట్ ఇవ్వొద్దని బాధితులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లిస్తానని నమ్మబలికి ఇద్దరు స్థానిక పెద్దమనుషుల సహాయంతో సంఘటన స్థలం నుండి బోర్ వెల్ వాహనాన్ని అక్కడి నుండి తరలించిన తరువాత బాధితులకు తాను ఎంత పడేస్తే అంతే తీసుకోవాలని లేదంటే ఒక్క రూపాయి కూడా ఇవ్వనని దబాయించి కేవలం 40వేలకు బలవంతంగా సంతకాలు పెట్టించుకోగా అట్టి డబ్బులను తిరస్కరించిన బాధిత కుటుంబం తమకు జరిగిన నష్టానికి ఏమాత్రం న్యాయం జరగలేదని బోరున విలపిస్తున్నారు. తాము పేదవాళ్ళము మాకు భూములు జాగలు ఏమి లేవని ప్రస్తుతం ఇంట్లో పడుకుంటే గోడలు కూలి ఎక్కడ మీద పడి ప్రాణాలు పోతాయోనని భయంతో కాలం వెళ్లదీస్తున్నామని సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## సింగరేణి సెక్టార్ 3 సిబిఎస్ఈలో పూర్తి పారదర్శకంగా అడ్మిషన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో నూతనంగా ప్రవేశ పెట్టిన సిబిఎస్ఈలో పూర్తి పారదర్శకంగా అడ్మిషన్స్ జరుగుతున్నాయని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్ 19న పాఠశాలకి అఫిలియేషన్ వచ్చిన సందర్భంగా మే 14 అడ్మిషన్స్‌కి నోటిఫికేషన్ జారీ చేసి, మే 25 వరకు అప్లికేషన్‌లను తీసుకొని, గురువారం నుండి సోమవారం వరకు అన్ని తరగతులకి స్క్రీనింగ్ టెస్ట్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ అడ్మిషన్‌లలో 80:20 (కార్మికులు: ఇతరులు)గా నిష్పత్తి పాలసీని పాటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పాఠశాలలో జరుగుతున్న స్క్రీనింగ్ టెస్ట్‌ని సింగరేణి యాజమాన్యం ఆర్జీ 2 అధికార ప్రతినిధి, పాఠశాల కరెస్పాండెంట్ పర్యవేక్షిస్తున్నారని, ఎటువంటి అపోహలని, అసత్య ప్రచారాలని నమ్మవద్దని ఆయన కోరారు. ప్రతిభకే పెద్ద పీట వేస్తామని ఆయన తెలిపారు.

## సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారం దిశగా ముందడుగు

**◊ఐఎన్‌టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహా రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐఎన్‌టియుసి ముందుంటుందని ఐఎన్‌టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహ రెడ్డి తెలిపారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారం దిశగా ముందడుగు పడుతున్నదని తెలిపారు. సోమవారం గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక ఏళ్ళుగా ఎదురుచూస్తున్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్ళగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సమస్య విషయంలో న్యాయపరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వాటికి పరిష్కారం చూపేలా తగిన సూచనలు ఇవ్వాలని సంబధిత అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారని ఆయన చెప్పారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కోల్ బెల్ట్ ఏరియా మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక కృషితో అనేక కీలక సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ ఆర్జీ 1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం, మహిళా వింగ్ ప్రెసిడెంట్ ఎం.శేషారత్నం, రీజియన్ జనరల్ సెక్రెటరీ ఆరెపల్లి శ్రీనివాస్, జాయింట్ జనరల్ సెక్రెటరీ గడ్డం కృష్ణ, నవీన్ కుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, ఎల్.ఆంజనేయులు, తాటి రాజయ్య, సిరిపురం నర్సయ్య, అల్లావుద్దీన్, దుబాసి వెంకటేశ్వర్లు, అశోక్, గడ్డం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న ఎలిగేడు పోలీస్ స్టేషన్ ప్రారంభం

**13న 22 సంవత్సరాల కల సాకారం**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇచ్చిన మాట ప్రకారం ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్‌ను ఈ నెల 13న ప్రారంభిస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లిఎసిపి గజ్జి కృష్ణ, సిఐలు ప్రవీణ్, సుబ్బారెడ్డి, కొండ పాక ప్రవీణ్, బర్ల అనిల్ కుమార్‌లతో కలిసి సోమవారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలిగేడు మండలం ఏర్పడి 22 సంవత్సరాలు గడుస్తున్న స్థానిక ప్రజల అవసరాలకు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 13న జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ యంత్రాంగంతో పోలీస్ స్టేషన్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్, మహిళ పోలీస్ స్టేషన్లను సైతం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలిగేడు మండల ప్రజలు వివిధ సమస్యల నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలి వెళ్లేవారని, ఈ నెల 13తో వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

**◊వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రో వేణుగోపాల్**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రో వేణుగోపాల్ సూచించారు. మండలం లోని రావల్లి లో సోమవారం వికసిత కృషి సంకల్ప్ అభియాన్‌వి మరియు విరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలువి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొలాస వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు వేణుగోపాల్, సహాయ అధ్యాపకులు డా. వి. రత్నాకర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య నిర్వహణ, పంట మార్పిడి, యూరియా వినియోగం, వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి కీలక అంశాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. యూరియా మోతాదుకు మించి వాడకూడదని రైతులకు సూచించారు. నేల పరీక్షల ఆవశ్యకతను మరియు సమగ్ర పోషక యాజమాన్యం గురించి ఆయన వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ అనుభవాలను, సమస్యలను శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. విరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలువి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని, దీని ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులు తెలుసుకొని తమ దిగుబడులను పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం మంగళవారంతో మిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ వో లు కాసారపు అశ్విని, సంధ్య, రైతులు బుర్ర భూమయ్య, రామారావు, గోపాలరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలి

### ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడంతో పాటు,నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

### ◉ 12.97 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల ప్రభాతవార్త:





ఓదెల మండల కేంద్రంలో ఓదెల గ్రామం నుండి పెగడపల్లి వరకు డి.ఎ.ఎఫ్.టీ ద్వారా రూ.12 కోట్ల 75 లక్షల రూపాయల నిధులతో డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన అలాగే ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నుండి డి 86 కెనల్ వరకు సి.సి రోడ్డు నిర్మాణం కోసం రూ10 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసి అనంతరం అంగన్వాడీ భవన నిర్మాణం కోసం ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్ నిధుల ద్వారా రూ.12 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపనలు చేసిన అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు అనంతరం ఓదెల మండలం లోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో రేషన్ షాపు ప్రారం భించిన అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి లబ్ధిదా రులకు ఇండ్ల పట్టాలు అంద జేశారుఈ సం దర్భంగా ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ ఓదెల మండల కేంద్రం నుండి పెగడపల్లి వరకు 12 కోట్ల 75 లక్షల రూపాయ ల తో డబల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారం భించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఓదెల నుండి మల్లికార్జున స్వామి దేవాలయం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం కు 10 కోట్లు నిధులు వెచ్చించి ఏర్పాటు చేస్తాను అన్నారు. కొమురె, భీమారపల్లె మల్లికార్జున స్వామి దేవాలయం వరకు రెండు కోట్లతో ఫార్మేషన్ కూడా చేయడం జరిగిం దన్నారు. రెండు కోట్లతో జీలకుంట, భీమార పల్లి,చిన్న కొమురే వరకు బీటు రోడ్ కూడా మంజూరు చేశామని త్వరలో ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు మానేరు నీరు త్రాగించేందుకు 90 లక్షల నిధులతో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణం కూడా ప్రారంభిస్తామన్నారు. కాల్వ శ్రీరాంపూర్ నుంచి పోత్కపల్లి వరకు బీటీ రోడ్ 25 కోట్లు మంజూరు చేసామని వాటి పనులు కూడా జరుగుతున్నాయని ప్రస్తుతం పైపులన్నీ డ్యామేజ్ కావడం వలన నీరు రాక ఇబ్బందులు పడుతున్నారని మిషిన్ భగీరథ పనులలో భాగంగా పనులు పూర్తి చేయిస్తానన్నారు. నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సంపును మంజూరు చేయించాను అన్నారు. గత ప్రభుత్వంలో రైతుల పండించిన వారి ధాన్యంలో ధాన్యం కటింగ్ పేరా నిలువునా దోచుకున్నారని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత గింజ కటింగు చేశానని మాట ఇచ్చి ఆ మాట ప్రకారం ఈ నియోజకవర్గంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం సన్న వడ్లకు బోనస్ పడుతుంది అన్నారు. ఓదెల, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాలల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోయడం జరిగింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రేషన్ షాపులలో సన్న బియ్యం పేదలకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి,ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ప్రదీప్ కుమార్, విజయేందర్ రెడ్డి,పడాల రాజు, మాజీ ఎంపిటిసి బోడ కుంట చిన్న స్వామి, నాయకులు పిట్టల రవికుమార్ తాళ్లపల్లి శ్రీనివాస్ ముంజల రాజేశం, నిమ్మ, గూగుల్ లోత్ లింగేషం, అధికారులు,డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోడెలను వ్యవసాయ అవసరాలకే వినియోగించాలి

### ❖కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### ❖తిప్పాపూర్ రాజన్న గోశాలలో రైతులకు 100 జతల కోడెల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



గోశాల లో పంపిణీ చేసే కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.సోమవారం సాయంత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో దరఖాస్తు చేసుకున్న రైతులకు 100 జతల కోడెలను 200 జీవాలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో వినోద్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్.ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 20 మంది లబ్ధదారులకు 11 లక్షల 20 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, తాసిల్దార్ పుష్పలత, రుద్రంగి ఏ ఎం సి చైర్మన్ చిలుకల తిరుపతి, సెక్రటరీ రాందాస్, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య, బైరే గంగ మల్లయ్య, తర్రె మనోహర్, పల్లి గంగాధర్, గండి నారాయణ, సూర యాదయ్య, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*





ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక లో శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రషీదులను ఎలా భద్రపరుకోవాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు, డా.జి. ప్రియదర్శిని, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట డా. జి.ప్రభాకర్, డా. ఎమ్. మహేష్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి. హెచ్. లోకేష్, వ్యవసాయ విస్తరణాధికారులు సాయితేజ, ప్రవీణ్, ముకుందరావు, ఆయిలపామ్ క్లస్టర్ ఇంచార్జి డి. హరీష్, మార్కెట్ డైరెక్టర్ కోటలింగం, వ్యవసాయ కోర్సు ను అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్ధార్థ్ రెడ్డి, ప్రజ్ఞ , రైతులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# మన ప్రభుత్వ బడిని మనమే కాపాడుకోవాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

ప్రో జయశంకర్ బడి బాటలో కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు మండల కేంద్రంలోని పి ఎం శ్రీ వీర్నపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల కేంద్రంలో ఇంటింటి సర్వే చేస్తూ అన్ని వసతులు, సౌకర్యాలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, ఉండే ప్రభుత్వ బడులకు మీ పిల్లలను పంపందాని తల్లితండ్రులకు వివరిస్తూ, మన ఊరి బడిని మనం కాపాడుకుందాం అంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు



# ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని, యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య



*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త*

..ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని ఓ యువకుడు ఉరి వే స ు క ొ ు ని ఆ త్మ హ త్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే తంగళ్ళపల్లి మండలం దేశాయి పల్లె గ్రామానికి చెందిన తుమ్మల వంశీ అనే యువకుడు ఇంటర్ పూర్తి చేసి కార్ మెకానిక్ షాప్ లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మృతుడు గత మూడు సంవత్సరాల నుండి ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ ఆడుతున్నాడు. బెట్టింగ్లో సుమారు పది లక్షల రూపాయలు వరకు పోగొట్టుకున్నాడు. అలాగే మృతుడు తన స్నేహితుల వద్ద అప్పులు చేసి ఆన్లైన్ గేమ్ లో డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ విషయం ఇంట్లో తెలిసి కుటుంబ సభ్యులు మందలించడంతో తమ పొలం వద్దకు చెట్టుకు ఉరివేసుకొని వంశీ ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుని మృతితో తల్లి తండ్రి కన్నీరు,మున్నీరుగావిలపిస్తున్నారు. మృతునికి తండ్రి శ్రీనివాస్, తల్లి మంజుల, తమ్ముడు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

# ప్రభుత్వం మారిన మా ఊరి రోడ్డు మారలేదు

**రెండు సంవత్సరాలుగా అసంపూర్తిగా బ్రిడ్జి,,**

**,వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందులు,**

**,గ్రామానికి అంబులెన్సు రావడం కూడా ఇబ్బందే,,**

*,వీర్నపల్లి ప్రభాత వార్త:*

ప్రభుత్వం మారిన తమ ఊరికి వెళ్లాడనికి బ్రిడ్జి పూర్తికాక దారిలేని పరిస్థితి దాపూరించ్చిందని మండల అధికార పార్టీ నాయకులు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మండల ప్రజాప్రతినిధులు ఎవ్వరు కూడా పట్టించు కోవడం లేదని అసంపూర్తి పనుల విషయం ఉన్నతధికారులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి పనులు పూర్తి అయ్యేలాగా అధికార పార్టీ నాయకులు చూడాలని మండలంలోని అడవి పదిర గ్రామానికి చెందిన యువకులు అంటున్నారు ఈ సందర్భంగా అడవి పదిర గ్రామ యువకులు మాట్లాడుతూ ప్రస్తుతం పోయిన సంవత్సరంలో బ్రిడ్జి ప్రక్క రైతుల పంటపొలాల్లో నుండి తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మించడం జరిగిందని ఇట్టి రోడ్డు కొద్దిపాటి వర్షానికే చేదిరిపోతుందని తద్వారా రాత్రింభవాళ్ళు సుమారు 2 కిలోమీటర్లు తిరిగి గ్రామంలోకి వెళ్లాలని, వర్షాకాలంలో ప్రజలకు విద్యార్థులకు వాహన దారులకు, సమస్య మొదలు అవుతుందని, ప్రజలు అనారోగ్యం పలావుతే గ్రామంలోకి అంబులెన్సు సైతం రావడానికి ఇబ్బంది ఆవుతుందని అన్నారు కావున అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోని కంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి వర్షాకాలనికి తాత్కాలిక రోడ్డుకు చర్యలు తీసుకునేలా చేస్తూ అసంపూర్తి బ్రిడ్జి పనులను పూర్తి చేయించాలని మండల నాయకులను కోరుతున్నారు



# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుంది

*తుంగతుర్తి . జూన్ 9.*



మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్, పిఎస్ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించిన బడివాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలలో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ ఉంటుందని అన్నారు. విశాలమైన తరగతి గదులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, సైన్స్ ల్యాబ్ ,గ్రంధాలయాలు, స్త్రీ, పురుషులకు వేరు వేరు మూత్రశాలలు ,మరుగుదొడ్లు ఉన్నాయని అన్నారు. ఉదయము సాయంత్రము వేల ప్రత్యేక తరగతులు నిర్వహించబడతాయని. దీంతోపాటుగా ఉచిత పాఠ్య పుస్తకాలు ,రెండు జతల యూనిఫాం మరియు మధ్యాహ్న భోజనం కూడా లభించునని. తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరినారు .ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్ రెడ్డి ఉపాధ్యాయులు ప్రభాకర్ ,రాకేష్ ,మహమ్మద్ ఆసరా పర్వీన్ ,నాగేశ్వరి అంగన్వాడి టీచర్ శారద తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఆపరేషన్ కగార్ పేరట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వి. కోటేశ్వరరావు అన్నారు. సోమవారం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న రాస్తారోకోను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు వామపక్ష పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రాస్తారోకో చేస్తున్న వామపక్ష నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వరుస కాల్పుల మూలంగా చత్తీస్ఘడ్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్కౌంటర్ చేశారని, ఆది మరవక ముందే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుధాకర్ ను దారణంగా కాల్చి చంపారని అన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వరుసగా జరుగుతున్న ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, ఆదాని వంటి కార్పొరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగ ణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి అం తకుముందు అరెస్టు చేసిన నాయకులను వ్యక్తిగత పూచి కత్తుపై విడుదల చేశారుప్పుల రజిత, వల్లపు దాసు సాయికుమార్, ఎల్గూరి గోవింద్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, పిండిగా నాగమణి, మడ్డి అంజిబాబు, రణపంగా కృష్ణ, నల్ల మేకల అంజయ్య, అర్వపల్లి లింగయ్య, కామల్ల లింగయ్య, నారాయణ వీరారెడ్డి గుండాల పుల్లయ్య, గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -- తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

రైతుల భూ సమస్యల పరిష్కారానికే అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహశీల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా




తహశీల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం రూపొందించారని, దీని ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కు గ్రామంలోని రైతులు 161 దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని, ఇప్పుడు ప్రతి రెవెన్యూ గ్రామంలో జరగబోయే భూ భారతి సదస్సు కు ముందు రోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని, రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహశీల్దార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సులు నిర్వహించడం, రైతులు సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, ఎంపిఎస్ఓ రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఈనెల 8న మహమ్మద్ ముస్కాన్ అనే మహిళ బిజిగిరి షరీఫ్ లో జరిగే ఉర్సు ఉత్సవానికి హైదరాబాద్ నుండి తన కుటుంబంతో కలిసి వచ్చి దర్శనం ముగించుకొని తన చెల్లెలుతో కలిసి ఐస్ క్రీమ్ తినడానికి వెళ్తే అక్కడ మహమ్మద్ అబ్దుల్ నయూమ్ అనే వ్యక్తి తనని వెంబడిస్తూ సైగలు చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేశాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## సూపరింటెండెంట్ నారాయణ రెడ్డి కి సన్మానం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి ని సోమవారం తెలంగాణ బిసి సిటిజన్స్ ఫెడరేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. మీ హయాంలో హుజూరాబాద్ ఆసుపత్రి పేదలకు మరిన్ని సేవలు అందించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, బిసి సిటిజన్ ఫోరం అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పకాయల సాగర్, రాఘవుల శ్రీనివాస్, ముషం రమేష్, పల్లె సతీష్, సందుపట్ల సదానందం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు గణితాన్ని బోధించుటకు అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థులు ఎంఎస్సీ బీఈడీ అర్హతలు కలిగి ఉండవలెనని బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతను ఇస్తూ డెమో ద్వారా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరుగును అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ గారు తెలిపారు. దరఖాస్తులు ఈనెల 12వ తేదీ వరకు సమర్పించగలరని 13 వ తేదీన డెమో నిర్వహించబడునని తెలియ జేశారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు.

## తూర్పు కోటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.

### సంగారబోయిన ఇంద్రసేన స్మారక భవనానికి 20 లక్షలు.

### పెరక కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయిస్తా.

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

**వరంగల్ కలెక్టరేట్ జూన్ 9 ప్రభాతవార్త:**

37వ డివిజన్ తూర్పు కోటను అన్ని విధాలుగా అభివృద్ధి పరచుటకు కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు అన్నారు. సోమవారం ఆయన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో



కలిసి ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, యాదవవాడ సీసీరోడ్స్, సీసీ డ్రైన్స్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ... ముదిరాజ్ భవన్ (సంగారబోయిన ఇంద్రసేన స్మారక భవన్) కు 20 లక్షలతో పాటు మరో 20 లక్షలు మంజూరు చేయించి పైన ఇంకో అంతస్తు కట్టిస్తామని, పెరక కమ్యూనిటీ హాల్ కు కూడా నిధులు మంజూరు చేస్తామని, రాబోయే కాలంలో తూర్పు కోట అన్ని విధాల అభివృద్ధికి ప్రత్యేక నిధులతో సంపూర్ణ అభివృద్ధి కీ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ లతో పాటు కార్పొరేటర్స్, మాజీ కార్పొరేటర్స్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సంగారబోయిన చందర్ స్థానిక నాయకులు, ప్రజలు, అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ( ఐఫోన్ )తిరిగి బాధితుడికి అప్పగించిన సుబేదారి పోలీసులు.

**ప్రభాతవార్త సుబేదారి:**

డి. రవీందర్ రెడ్డి అడ్వకేట్స్ కాలనీ, హనుమకొండ అనే వ్యక్తి ఈరోజు అనగా 09/6/25 రోజున పని నిమిత్తం అడ్వకేట్స్ కాలనీ నుండి సుబేదారి కి వచ్చే క్రమంలో మార్గమధ్యంలో తన సెల్ ఫోన్ ను ప్యాంట్ జేబులో నుండి జార విడిచినాడు. తను ఎంత వెతికిన కనిపించకపోయేసరికి డి. రవీందర్ రెడ్డి వెంటనే డయల్ 100 ద్వి సుబేదారి పోలీస్ స్టేషన్ వారికి చేయగా బ్లూ కార్ట్స్ కానిస్టేబుల్ డి. అఖిల్ మరియు మహిళా హెడ్ కానిస్టేబుల్ అరుణ లు వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలోనే పోగొట్టుకున్న సెల్ ఫోన్ అతనికి అప్పగించినారు.



## జిల్లాలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో శిక్షణ ఐ.ఏ.ఎస్. అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడ ప్రణయ్, సౌరబ్శర్మ, హరీష్చౌదరి, క్యారలీన్, సలోనిలు సోమవారం కలెక్టర్ కార్యాలయంకు చేరుకోగా అదనపు కలెక్టర్లు



పింకేష్ కుమార్, రోహిత్కుమార్లు స్వాగతించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సమావేశమై జిల్లా ప్రాధాన్యతాంశాలపై చర్చించారు. అనంతరం జనగామ మండలంలోని పెంబర్తి కో-ఆపరేటివ్ సొసైటీ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వస్తువులను పరిశీలించారు. అదేవిధంగా రఘునాథపల్లిలోని కన్యకపరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. వీరివెంట లైజన్ అధికారులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రవీందర్లు ఉన్నారు.

## హెల్తీ అండ్ హైజిన్ కుకింగ్పై రెండురోజుల శిక్షణ

**జనగామ రూరల్, జూన్ 9 ప్రభాతవార్త :**

కేజీబీవీ జిల్లా స్థాయి హెల్తీ అండ్ హైజిన్ కుకింగ్పై జిల్లాస్థాయి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ మండలం చౌడారం కేజీబీవీలో నిర్వహించారు. ఈసందర్భంగా హెల్తీ అండ్ హైజిన్ వంట తయారీకి కిచెన్ ఎస్ఓపి పాటిస్తూ కొత్త మెనూ ప్రకారం వివిధ రకాల వంటకాలను ఏ



విధంగా తయారు చేయాలో, ఎలాంటి శుభ్రత ప్రమాణాలు పాటించాలి అని స్టేట్ లెవెల్లో శిక్షణపొందిన డిఆర్పిల ద్వారా వంట మనుషులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోండా, వడ, పొంగల్, ఎగ్బజ్జి, ఆనియన్ పకోడా, టమోటా చట్నీ, పల్లి చట్నీ, కోకోనట్ చట్నీ, కంద గ్రేవీ కర్రీ పప్పు, బాయిల్డ్ ఎగ్, కర్రీ మొదలగునవి పోషకాలు లోపించకుండా ఏ విధంగా తయారు చేయాలో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారులు నవీన, రాణి అకౌంటెంట్లు మమత రజిని, బచ్చన్నపేట్, చిల్పూర్, దేవరుప్పుల, ఘన్పూర్ స్టేషన్, చౌడారం, కొడకండ్ల కేజీబీవీల నుండి, యుఆర్ఎస్ నుంచి, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల నుండి హెడ్ కుక్స్, అసిస్టెంట్ కుక్స్ మొత్తం 42మంది పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన పరశురామ్

**జనగామ, జూన్ 9 ప్రభాతవార్త :**

తెలంగాణ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ మాదిగను నియమించడం శుభపరిణామంఅని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జేరిపోతుల పరశురామ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశజ్యోతి



డ. ం ్ర వ ్ర రి శా న న న భ్యులు సభ్యులు అంబేద్కర్ వాది అడ్లూరి లక్ష్మణ్ అని కొనియాడారు. కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జ ా తీ య ం ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, గ్యాదరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.